విశాలాంధ్ర



ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

గురువారం 25 సెప్టెంబరు 2025 8 పేజీలు

గోతిలోపడ్డ ఆర్టీసీ బస్సు

ప్రయాణికుల తీవ్ర ఇబ్బందులు

విశాలాంధ్ర - లింగపాలెం: ఏలూరు-చింతలపూడి ప్రధాన రహదారిలో ధర్మాజీగూడెం సొసైటీ సమీపంలో పడిన గోతులలోకి వెళ్లిన బస్సు నిలిచిపోవటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రహదారి మధ్యలో బస్సు నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. గోతులలో పడి నిలిచిపోయిన బస్సును బయటకు తీసేందుకు మనుషులు ప్రయత్నించినా సఫలం కాలేదు. దీంతో ట్రాక్టర్ ద్వారా బస్సును బయటకు లాగించారు. గ్రామంలో మూడు చోట్ల పెద్దపెద్ద గోతులు పడటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వాహనాలు వెళ్లడానికి వీలులేని పరిస్థితి ఏర్పడింది. అయినా దీనిపై అధికారులు స్పందించకపోవడంపై తీవ్ర విమర్శలకు దారితీస్తుంది. తాత్కాలికంగా నైనా గోతులు పూడ్చించి వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నా అధికారులు, పాలకులు ఎందుకు స్పందించడం లేదంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రహదారి పరిస్థితి ఇలాగే ఉంటే మరిన్ని అవాంతరాలు తలెత్తే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

నేడు స్వచ్ఛతా హీ సేవా

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా, డివిజన్, మండల స్థాయిలోని, జిల్లా అధికారులు వారి శాఖ సిబ్బంది ఈనెల 25న ఉదయం 08:00 గంటలకు వారి కార్యాలయాలలో "ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్" దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమం విధిగా నిర్వహించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఉత్తర్వులు జారీ చేశారు. స్వచ్చతా హీ సేవా 2025 ప్రచారం కింద పౌరులను తమ పరిసరా లను శుభ్రపరచడానికి, పరిశుభ్రత సంస్కృతిని ప్రోత్సహించడానికి భారత ప్రధానమంత్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. తదనుగుణంగా ఈ నెల 25న ఉదయం 08:00 గంటలకు ▶మిగతా 2లో..

నేడు 1146 మంది పశ్చిమ టీచర్లకు నియామక ఉత్తర్వులు

విశాలాంధ్ర ప్రతినిధి - ఏలూరు : కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత తీసిన మెగా డీఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేసే ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 16 వేల మంది డీఎస్సీ అభ్యర్థులకు సీఎం చంద్రబాబు సమక్షంలో నియామక పత్రాలు అందజేయనున్నారు. ఇందులో భాగంగానే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఏర్పడిన క్లియర్ వేకెన్సీల ద్వారా డీఎస్సీలో ఎంపికైన 1146 అభ్యర్థులకు అమరావతిలోని సచివాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభలో నియామక ఉత్తర్వులు అందజేయనున్నారు. ఈ మేరకు ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ అధికారి వెంకట సుబ్బమ్మ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని 15 అసెంబ్లీ నియోజకవర్గాల్లోని 49 మండలాల ఎంఈఓల సమక్షంలో డీఎస్సీ ▶మిగతా 2లో..

కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి మహర్దశ?

ఆసుపత్రి అభివృద్ధికి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ నెరవేరనుందా!

విశాలాంధ్ర - కొవ్వూరు: దాదాపు నాలుగు నియోజకవర్గాల ప్రజలకు సేవలందిస్తున్న కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ పట్టనుందా? అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆసుపత్రి అభివృద్ధి కోసం.. 50 పడకల నుంచి వంద పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్ది, వైద్యులు సిబ్బంది కొరత తీర్చాలంటూ ప్రస్తావించటం కీలక మలుపు కానుందా వేచి చూడాలి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొవ్వూరు నియోజకవర్గ పర్యటనలో భాగంగా తాళ్లపూడి మండలం మలకపల్లి పర్యటనలోను, అనంతరం కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో జరిగిన టీడీపీ నాయకుల, కార్యకర్తల సమావేశంలో కొవ్వూరు ఆసుపత్రిని వంద పడకలు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇవ్వడంతో ఆసుపత్రి అభివృద్ధి పథంలోకి వెళుతుందని కొవ్వూరు నియోజకవర్గ ప్రజలే కాక గోపాలపురం, నిడదవోలు తదితర నియోజకవర్గ ప్రజలు కూడా ఆశలు పెంచుకున్నారు. ప్రస్తుత కొవ్వూరు ఆసుపత్రి పరిస్థితిని ఒకసారి అవలోకనం చేస్తే.. నాలుగు దశాబ్దాల క్రితం ఏర్పాటైన కొవ్వూరుప్రభుత్వ ఆసుపత్రి కొవ్వూరు నియోజకవర్గం ప్రజలకే కాక పరిసర నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఎత్తున సేవలందించి మంచి పేరు పొందింది. ఈ నేపథ్యంలోనే ఆసుపత్రిలో వైద్యుల కొరత.. మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ▶మిగతా 2లో..

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జె. అమృతం

విశాలాంధ్ర-ఏలూరు: స్థానిక జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి ఛాంబరులో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పి.జె.అమృతం మాట్లాడుతూ జిల్లాలో స్కానింగు సెంటర్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసి పూర్తిస్థాయిలో నివేదికలు అందజేయాలని ఆదేశించారు. లింగనిర్ధారణ పరీక్షలు చేయడం చట్టరీత్యా నేరమని, ఇటువంటి చర్యలకు ఎవరు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ లింగనిర్ధారణ పరీక్ష నిషేధిత చట్టం గురించి తెలుసుకుని అవగాహన చేసుకోవాలని కోరారు. ప్రతి ఆడబిడ్డ జన్మించడానికి, ఎదగడానికి, చదవడానికి సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ కృషిచెయ్యాలని కోరారు. ఐఎంఏ, పోలీసు టీమ్ లుగా ఏర్పడి డెకాయ్ ఆపరేషన్లను నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ సమాజంలో బాధ్యతగా మెలగాలని, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగు తున్నట్లు వారి దృష్టికి వస్తే వెంటనే ఫిర్యాదు చేయాలని తెలిపారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఆడపిల్లలు నిష్పత్తి తక్కువగా ఉన్న గ్రామాలలో ప్రత్యేక నిఘా పెట్టి, అక్కడ వారికి అవగాహన కల్పించి ▶మిగతా 2లో..

అరటి ఫైబర్ యూనిట్లతో జీవనోపాధి

-కలెక్టర్ మహేష్ కుమార్

విశాలాంధ్ర - అమలాపురం : అరటి ఫైబర్ యూనిట్లు స్థాపించి పర్యావరణ అనుకూల ఉత్పత్తులు తయారీ ద్వారా స్థానిక ప్రజానీకానికి జీవనోపాధులు మెరుగుపరచాలని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఉద్యాన, పరిశ్రమల కేంద్రం అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ రాజమహేంద్రవరంలో అరటి నార ఉత్పత్తుల తయారీ యూనిట్‌ను సందర్శించి, అరటి నార ఆధారిత చేతివృత్తి ఉత్పత్తుల తయారీ ప్రక్రియను స్వయంగా ▶మిగతా 2లో..

కార్మిక హక్కులను కాలరాస్తే సహించం

- పని గంటల పెంపు విరమించుకోవాలి
- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్

విశాలాంధ్ర - కాకినాడ : అసెంబ్లీ సమావేశాల్లో పనిగంటల పెంపుదలను ఆమోదించడాన్ని నిరసిస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో బుధవారం కాకినాడలో జీజీటి వద్దనున్న మస్తర్ల కార్యాలయాల వద్ద నిరసన చేపట్టారు. ఈ నిరసనలో ముఖ్య అతిథిగా పాల్గొన్న తోకల ప్రసాద్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు కాలరాస్తే సహించేది లేదన్నారు. ఉద్యోగులు, కార్మికులపై పనిభారం మోపేందుకే పని గంటల పెంపు అని, పని గంటల పెంపుదల తక్షణమే విరమించుకోవాలని, కార్మికుల, ఉద్యోగుల ఆధ్వర్యంలో ఉద్యమిస్తూ ఉద్యమాలను తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు. పని గంటల పెంపుదల కార్పొరేట్ వ్యక్తులకు, బడా పారిశ్రామికవేత్తలకు అదాని, అంబానీలకు లాభం చేకూర్చేందుకేనన్నారు. ప్రభుత్వ రంగాలను ఒక్కొక్కటిగా ప్రైవేటీకరణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధమౌతుందని, 8 గంటల పని దినాలు అమలుకు ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాలు చరిత్ర ఉన్నదన్నారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పని గంటల పెంపును తక్షణమే ఉపసంహరించుకోవాలని లేకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, లక్ష్మణ్, వీరబాబు, దుర్గా, మహేశ్వరి, కావయమ్మ, అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

వృత్తివిద్య కోర్సులకు శిక్షణ

సెయింట్ జాన్స్ శిక్షణ కేంద్రానికి డిమాండ్

విశాలాంధ్ర - లింగపాలెం : పల్లె ప్రాంతాలలో వృత్తివిద్య కోర్సులపై శిక్షణ ఇస్తూ అనేక మంది యువతి,యువకులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుంది రంగాపురంలోని సెయింట్ జాన్స్ వృత్తివిద్య కేంద్రం. మూడేళ్లుగా ఈ కేంద్రంలో కంప్యూటర్, ఆంగ్లం నేర్పించడం, మహిళలకు కుట్లు,ఎంబ్రాయిడింగ్‌లపై శిక్షణ ఇస్తున్నారు. ఇప్పటికి 500 మందికిపైగా యువతీ యువకులు ఈ కేంద్రంలో శిక్షణ పొందినట్లు నిర్వాహకులు వెల్లడించారు. పట్టణాలకు దూరంగా ఉండే పల్లెలకు ఈ కేంద్రంలో వివిధ వృత్తులలో శిక్షణ పొందటానికి అనుకూలంగా ఉంది. పల్లె ప్రాంత యువతీ యువకులకు ఈ శిక్షణ కేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ ప్రాంత ప్రజలు అంటున్నారు. ఇక్కడ శిక్షణ పొందిన అనేకమంది స్వచ్ఛందంగా ఉపాధిని పొందుతున్నారు. స్పోకెన్ ఇంగ్లీష్ వల్ల ఉన్నత చదువులు చదివేందుకు ఉపయోగంగా ఉందని యువత అంటున్నారు. శిక్షణ కేంద్రంలో మరింత మందికి అవకాశం కల్పించి కొత్త కోర్సులను ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు కాట్రు జాన్ రాజ్ తెలిపారు. కొత్తగా బ్యూటీషియన్ కోర్సు ప్రవేశపెడుతున్నట్లు ఈయన వెల్లడించారు. ఈ కోర్సుకు డిమాండ్ ఉండటం వల్ల దీనిపై శిక్షణ ఇస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కోర్సు మూడు నెలల నుంచి ఆరు నెలల వరకు ఉంటుందని వెల్లడించారు. ఈ కోర్సులో చేరేవారికి శిక్షణ ఇచ్చేందుకు ట్రైనర్స్‌కు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు.ట్రైనర్స్ గా వచ్చేవారు 9346393656 మొబైల్ నంబర్ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు. అర్హత కలిగిన వారందరికీ ధపాలవారీగా శిక్షణ ఇచ్చేందుకు కేంద్రంలో చేర్చుకుంటున్నామని జాన్ రాజ్ వివరించారు.

పెన్షనర్ల బకాయిలు చెల్లించాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం స్థానిక యూనిట్ భవనంలో అధ్యక్షులు బి. హరికుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షులు బి. హరికుమార్, సంఘ సలహాదారు వి. కె. వీరారావు, ఉపాధ్యక్షులు ముత్యాల అర్జున రావు, ఓ. కృష్ణకుమారి, సంఘ కార్యవర్గ సభ్యులు గాజుల మురళీకృష్ణ, దాసం వెంకటరమణ, సి హెచ్. సూర్య ప్రకాశరావు, కె. తాతారెడ్డి తదితరులు పెన్షనర్ల సమస్యలపై మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా పెన్షనర్లకు రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. తక్షణమే 12వ వేతన సంఘం కమిషనరును నియమించి ఉద్యోగులకు, పెన్షనర్లకు 30% ఇంటిరిమ్ రిలీఫ్ ,తాత్కాలిక భృతి చెల్లించాలని డిమాండ్ చేసారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ ఈ. హెచ్. ఎస్. కార్డు పై వైద్య సేవలు సరిగ్గా అందటం లేదని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ. హెచ్. ఎస్. పరిమితిని 2 లక్షల నుండి 5 లక్షల కు పెంచి అన్ని నెట్వర్క్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు బలోపేతం చెయ్యాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. భవిష్యత్‌లో సంఘ భవనం వద్ద పెన్షనర్ల వాహనాలు పెట్టుకునేందుకు పెట్టుకునేందుకు నిర్మించే షెడ్ కు అయ్యే ఖర్చు సుమారు రూ.50 వేలు భరిస్తానని సంఘ కార్యవర్గ సభ్యులు గాజుల మురళీకృష్ణ ప్రకటించినందుకు ధన్యవాదాలు తెలియచేసారు. ఈ సమావేశంలో సంఘ కోశాధికారి జనాబ్ ఎండి. ముస్తఫా, కార్యదర్శి వై.వి.ఎస్.మూర్తి, సంఘ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

జీవనోపాధి (1వ పేజీ తరువాయి)

ఉద్యాన అధికారి బివి రమణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉద్యాన అధికారి రమణ ప్రాజెక్టు గురించి జిల్లా కలెక్టర్ వారికి వివరిస్తూ రావులపాలెం మండలంలో అరటి నార సేకరణ జరుగుతోందని సేకరించిన నార ద్వారా రాజమహేంద్రవరంలో చేతివృత్తి ఉత్పత్తుల తయారీ జరుగుతోందన్నారు. స్థానికంగా అరటి సాగు అవుతున్న రావులపాలెం ప్రాంతంలో అరటినార ఉత్పత్తి ద్వారా రైతులకు అదనపు ఆదాయాన్ని పెంచడంతో పాటు గ్రామీణ స్థాయిలో చిన్న చిన్న కుటీర పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశాలను అరటి ఫైబర్ పరిశ్రమ సృష్టించగలదన్నారు. కోనసీమ జిల్లాలో సుమారు 24వేల ఎకరాలలో అరటి సాగు జరుగుతోందని, ఒక ఎకరం అరటి సాగు నుండి సుమారు 800-1,000 అరటి బొందలు లభిస్తాయన్నారు. ఇవి ఒక్కో చెట్టుకు సుమారు 200 గ్రాముల అరటి నార, 10 కిలోల వ్యర్థాన్ని ఉత్పత్తి చేస్తాయని, దీని ద్వారా ఒక ఎకరానికి సుమారు 160-200 కిలోల అరటి నార సేకరించవచ్చునన్నారు. ప్రస్తుత మార్కెట్ ధర ప్రకారం కిలో నార ధర సుమారు రూ.200 ఉండటంతో, రైతులకు ఒక ఎకరానికి రూ.32, వేల నుండి రూ.40వేల వరకు అదనపు ఆదాయం లభిస్తుందన్నారు. అదనంగా, ఒక ఎకరం నుండి లభించే 8-10 టన్నుల వ్యర్థాన్ని పశువుల ఎరువుతో కలిపి నాణ్యమైన వర్మికంపోస్ట్ తయారు చేయవచ్చున నన్నారు. పొటాష్ అధికంగా ఉండే ఈ వర్మీ కంపోస్ట్ తయారీ సేంద్రీయ వ్యవసాయానికి అత్యంత ఉపయోగకరంగా ఉంటుందన్నారు. నారలను టెక్స్‌టైల్స్, చేతివృత్తి ఉత్పత్తులు, తాడులు, బ్రష్‌లు, కుషన్‌లు వంటి వివిధ ఉత్పత్తుల తయారీకి ఉపయోగపడుతున్నాయని కలెక్టర్ తెలిపారు.

ఉత్తర్వులు (1వపేజీ తరువాయి)

అభ్యర్థులను ప్రత్యేక బస్సుల్లో అమరావతి తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. 25వ తేదీన అమరావతిలో జరిగే కార్యక్రమానికి వెళ్లేందుకు నూతనంగా ఎంపికైన డీఎస్సీ అభ్యర్థులు 24వ తేదీ రాత్రి జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. వారికి అవసరమైన వసతి సదుపాయాలన్నీ జిల్లా విద్యాశాఖ ఏర్పాటు చేసింది. ఈ అభ్యర్థులందరినీ 25వ తేదీ ఉదయం ఏలూరు నుండి బస్సుల్లో అమరావతి తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి ఉమ్మడి పశ్చిమలోని 15 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్, ఇతర అధికార ప్రజాప్రతినిధులకు ఆహ్వానాలు స్వయంగా విద్యాశాఖ అధికారులు అందజేశారు. జిల్లాల వారీగా చూసుకుంటే ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఎంపికైన 1146 మంది ఉపాధ్యాయుల్లో గోపాలపురం 95 మంది, కొవ్వూరు 85 మంది, నిడదవోలు 49 మంది, చింతలపూడి 150 మంది, దెందులూరు 55 మంది, ఏలూరు 78 మంది పోలవరం 115 మంది, ఉంగుటూరు 50 మంది, ఆచంట 57 మంది, భీమవరం 51 మంది, నరసాపురం 72 మంది, పాలకొల్లు 67 మంది, తాడేపల్లిగూడెం 64 మంది, తణుకు 37 మంది, ఉండి 42 మంది, ఇతర జిల్లాలకు 79 మంది కలిపి మొత్తం 1146 మందికి నూతన ఉపాధ్యాయులు ఈ నియామక పత్రాలు ఇవ్వనున్నారు.

సేవా (1వ పేజీ తరువాయి)

"ఏక్ దిన్, ఏక్ ఘంటా, ఏక్ సాథ్ దేశవ్యాప్త పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు. బహిరంగ ప్రదేశాలలో, స్థానిక పరిశుభ్రత ప్రచార కార్యక్రమాలు నిర్వహించ డం, వాటిలో పాల్గొనాలని ఆయన సూచించారు. బాధ్యతాయుత మైన అలవాట్లను అలవర్చుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, వ్యర్థాలను వేరు చేయాలని, ఇంట్లోనే కంపోస్ట్ చేయాలని కలెక్టర్ సూచించారు. అన్ని మున్సిపాలిటీలు, పంచాయతీలు, విద్యాసంస్థలు, యువజన సంఘాలు, సమాజ సంస్థలు సహా అన్ని రంగాల నుండి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

చర్యలు (1వ పేజీ తరువాయి)

బాలికల నిష్పత్తిని పెంచాలన్నారు. సంతాన ఉత్పత్తి సాఫల్య కేంద్రాలపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి, రికార్డులను క్షుణ్ణంగా అధ్యయనం చేయాలన్నారు. సమాజంలో ఆడ, మగ అంతరాలు తొలగించేందుకు సంబంధిత వైద్యాధికారులు ప్రజలలో విస్తృత అవగాహన పెంచేలా నిరంతరం కృషిచేయాలని కోరారు. ఈ సమావేశంలో డియస్పి బి.శ్రవణ్ కుమార్,గైనకాలజిస్టు డాక్టర్ లక్ష్మీకిరణ్, పిడియాట్రిషన్ డాక్టర్ సుజాత దేవి, ఎన్జీవో జ్యోతి, ఎన్జీవో శ్రీ శివకృష్ణ, డెమో ఇన్చార్జి డాక్టర్ పూజ , లీగల్ కన్సల్టెంటు శ్రీవడ్డే రవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మహర్దశ (1వ పేజీ తరువాయి)

కొవ్వూరు పక్కనే ఉన్న రాజమండ్రి ప్రభుత్వ పెద్ద ఆసుపత్రికి తరచూ రిఫర్ చేస్తూ రిఫరల్ ఆసుపత్రిగా కొంత చెడ్డ పేరు తెచ్చుకున్న మాట వాస్తవం. అనంతర కాలంలో వంద పడకల ఆసుపత్రిగా కాగితాలకే పరిమిత మైంది కానీ వాస్తవ రూపం దాల్చలేదు. కొవ్వూరు నియోజకవర్గం నుంచి ఇద్దరు మంత్రులు కె ఎస్ జవహర్ ఎక్సైజ్ శాఖ మంత్రిగా, జగన్ ప్రభుత్వంలో తానేటి వనిత హెూం మంత్రిగా పనిచేసినా ఆసుపత్రి అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందన్న విమర్శలు లేకపోలేదు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కొవ్వూరు నియోజకవర్గం పర్యటనకు వచ్చి ఆసుపత్రి అభివృద్ధికి హామీ ఇవ్వడంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు తరచూ అసెంబ్లీ సమా వేశాల్లో కొవ్వూరు ఆసుపత్రి విషయమై స్పందించి మాట్లాడడంతో విషయం మరింత ఆసక్తికరంగా మారింది.

ఆసుపత్రికి దాతల సహకారమే ఎక్కువ..

కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిలో దాతల సహకారమే ఎక్కువ అని చెప్పక తప్పదు. ఎందుకంటే ఆసుపత్రి భవనం నిర్మించారు కానీ మౌలిక సదుపాయాల విషయంలో దాతలు పెద్ద ఎత్తున స్పందించారు. దీనికి ఉదాహరణగా ప్రముఖ పారిశ్రామికవేత్త,అవంతి ఫీడ్స్ రొయ్యల మేత కర్మాగారం చైర్మన్ అల్లూరి ఇంద్ర కుమార్ ఈ ఆసుపత్రికి చేసిన సేవలు ఎక్కువ అని పేర్కొనవచ్చు. బాలింతల వార్డులో విద్యుత్ కోతలతో కరెంటు తరచూ పోవడంతో బాలింతలు చంటి బిడ్డలతో చాలా ఇబ్బందులు పడేవారు. ఆ బాలింతల వార్డులో ఏసీలను ఏర్పాటు చేసి వారికి ఉపశమనం కలిగించారు. ఆసుపత్రిలో మినరల్ వాటర్ యంత్రం ఏర్పాటు చేసి తాగునీటి కొరతను అరికట్టారు. కంటి వైద్యం కోసం సదుపాయం లేక అల్లాడుతున్న రోగులకు హైదరాబాదుకు చెందిన దక్కన్ కెమికల్స్ యాజమాన్యం లక్షలాది రూపాయలతో కంటి వైద్య ఆపరేషన్ థియేటర్ ను, యంత్రాన్ని ఏర్పాటు చేసి సదుపాయం కల్పించారు. తాజాగా ప్రముఖ దర్శకుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ రాజ్యసభ ఎంపీగా తన నిధులనుంచి 50 లక్షలు విడుదల చేసి ఆసుపత్రిలో అదనపు భవనాల నిర్మాణాలకు కృషి చేశారు. ఈ నేపథ్యంలో పబ్లిక్ హెల్త్ ఆధ్వర్యంలో అదనపు భవనాలు నిర్మితమవు తున్నాయి.

విజయేంద్ర ప్రసాద్ స్వస్థలం కొవ్వూరు కావడంతో జన్మభూమి రుణాన్ని కూడా తీర్చుకున్నట్లు అయ్యిందని చెప్పవచ్చు. అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తానని పేర్కొన్న నేపథ్యంలో ఆసుపత్రి అభివృద్ధి కావాలని అందరం ఆకాంక్షిద్దాం.

వైద్య శిబిరాలను వినియోగించుకోండి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను మహిళలంతా వినియోగించుకోవాలని రామనుజపురం గ్రామపంచాయతీ సర్పంచ్ అడపా నాగలక్ష్మి పేర్కొన్నారు. మండలంలోని రామనుజపురం గ్రామంలో బుధవారం స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వైద్య శిబిరాన్ని బయ్యనగూడెం ప్రభుత్వ ఆసుపత్రి ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్. సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అడపా నాగలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వ వైద్యుల వద్దకు వచ్చి తమ ఆరోగ్యాన్ని పరీక్షించు కోవాలని, వైద్యులు ఇచ్చే సూచనల మేరకు తగిన మోతాదులో మందులను వాడి తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె తెలిపారు. డాక్టర్ వి. సత్యనారాయణ మాట్లాడుతూ మహి ళల్లో వచ్చే వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సుంకర రాజేష్, సొసైటీ అధ్యక్షులు కోనే శ్రీను, పరిమి రాంబాబు, వామిశెట్టి మధు, సూపర్వైజర్లు చాన్ భాష, మరియమ్మ, ఎం ఎల్ హెచ్ పి యువరాజు, రవితేజ, సంధ్య, ఏఎన్ఎంలు బేబీ కుమారి, గంగాదేవి, మణి కుమారి, హెల్త్ అసిస్టెంట్లు మోహన్, సుబ్బారావు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

రాజవరంలో డ్రైనేజీ పూడిక తీయించాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : గ్రామంలో డ్రైనేజీపూడిక తీయించాలని సీపీఐ రాజవరం గ్రామ శాఖ కార్యదర్శి రేల నరసింహారావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో రాజవరం గ్రామపంచాయతీ పరిధిలో గల రాజవరం గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, డ్రైనేజీలు లేక ఇళ్లలో వాడిన నీరు బయటకు వెళ్లడానికి వీలు లేక నీరు నిల్వ ఉండి దోమలు విజృంభిస్తున్నాయని తెలిపారు. తద్వారా సీజనల్ వ్యాధులు కూడా ప్రబలుతున్నాయని , గ్రామంలో పారిశుధ్య పనులు కూడా మందకొడిగానే కొనసాగు తున్నాయని, వర్షా కాలం కావడంతో గుంతలలో నీరు నిలిచిపోవడంతో దోమలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. వీధులలో బ్లీచింగ్ చల్లించాలని, కొత్త కాలనీలో కూడా డ్రైనేజీలు లేక కాలనీ ప్రజలంతా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎన్నికల్లో మాత్రం ప్రజాప్రతినిధులు ఓట్ల కోసం తమకు ఏ పనైనా చేసేస్తాం అని మాటలు చెప్పి, గద్దెనెక్కిన తర్వాత గ్రామ అభివృద్ధిని నీరుగారుస్తున్నారని, అధికారులు చొరవ చూపాలని, గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని నరసింహారావు తెలిపారు.

ప్రతిభా పురస్కారం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : ప్రతిభ గల విద్యార్థులను ప్రోత్సహించాలనే మంచి ఆశయంతో ది. సిటిజెన్ కో ఆపరేటివ్ సొసైటీ ప్రతీ సంవత్సరం ప్రతిభా పురస్కారం అందచేస్తుందని స్థానిక బ్రాంచి మేనేజర్ పి. వినోద్ వర్మ తెలిపారు. బుధవారం స్థానిక బ్రాంచి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో 10వతరగతి, ఇంటర్‌లో ప్రతిభ కనబరిచిన 7గురు విద్యార్థులకు , ఒక్కొక్కరికి రూ. 10,000 నగదు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న భీమా ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు గరికపాటి బాపయ్య శర్మ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా ఈ సంస్థ చేస్తున్న ప్రతిభా పురస్కారాల పంపిణీని కొనియాడారు. ఏ. పి. ట్రాన్స్కో విశ్రాంత అధికారి పి. వి. సుబ్బరాజు అవార్డ్ పొందిన విద్యార్థులను అభినందించారు. సంస్థ మాజీ రీజనల్ మేనేజర్ ఎం. నాగేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు యండపల్లి శ్రీనివాస్‌రెడ్డి, పూడి వి వి. సత్య నారాయణ, పల్నాటి బాబూరావు సిబ్బంది ఎమ్ ఎస్ ఆర్ కె అయ్యప్ప, శివశ్రీ, దేవి, శ్రీనివాస్, పూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్ ధాన్యం సేకరణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర- పాలకోడేరు : ఖరీఫ్ 2025 ధాన్యం సేకరణ పై పాలకోడేరు సొసైటీ సీఈవో నరసింహరాజు ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వ హించినట్లు మండల వ్యవ సాయ అధికారిణి బి. సంధ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవగాహన సదస్సులో ఏవో మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్‌కు ప్రభుత్వం మద్దతు ధర వరి ఏ గ్రేడ్ రకానికి క్వింటాకు 2389 రూపాయలు గాను, కామన్ గ్రేడ్ రకానికి క్వింటాకు 2369 రూపాయలు గాను నిర్ణయించిందని అన్నారు. ముఖ్యంగా ఎంటియు 7029, ఎంటియు 1318, పి ఎల్ ఏ 1100 కామన్ రకాలుగా గుర్తించబడతాయని దీనిని రైతులు గమనించాలన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని అమ్మినట్లయితే రైతులు వేలిముద్ర వేసిన 48 గంటల్లో ధాన్యం డబ్బులు రైతు ఖాతాకు జమవుతాయి అని, ఖరీఫ్ ధాన్యం సేకరణకు అవసరమయ్యే గోనె సంచుల్ని రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ భారతి విజయలక్ష్మి, ధాన్యం కొనుగోలు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఆక్వా రంగంలో సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే ధర్మరాజు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు నియోజకవర్గంలో ఆక్వా రంగానికి సంబంధించిన సమస్యలపై బుధవారం ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అసెంబ్లీలో ప్రస్తావించారు. ఆక్వా రంగం అభివృద్ధి కోసం తీసుకోవల్సిన చర్యలపై రైతుల తరుపున ఎమ్మెల్యే అసెంబ్లీ సమావేశంలో పలు సూచనలు చేసారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేపల పెంపక రంగాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపేందుకు ఏపీ రాష్ట్ర చేపల చట్టం 2020లో రూపొందించిన చట్టానికి కీలక సవరణలు చేయడం ఆక్వా రైతులకు శుభపరిణామన్నారు. ఈ సవరణ బిల్లుకు ఆమోదం తెలుపుతున్నానన్నారు. ఈ చట్టం ద్వారా చేపల పెంపక అనుమతులు, చేపల వ్యాపారం ప్రక్రియను సరళీకరించడం, పాత రిజిస్ట్రేషన్ల ఎండార్స్మెంట్‌కు స్పష్టమైన నిబంధనలు ప్రవేశపెట్టడం, లైసెన్సుల కాలపరిమితిని సముచి తంగా సవరించడం, అభిప్రాయాలు-సమస్యలు పరిగణనలోకి తీసుకోనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు, ఆక్వా రైతులకు రూపాయి యాభై పైసలకే (1.50 /-) కరెంటు అందించటం, ఆక్వా జోన్- నాన్ ఆక్వా జోన్ చెరువులు నమోదు ప్రక్రియ, ఆక్వా రైతులు తరుపున ఎమ్మెల్యే మరికొన్ని సూచనలు చేశారు.

ఘనంగా ఎన్ఎస్ఎస్ దినోత్సవం

విశాలాంధ్ర -భీమవరం: ఎస్.ఆర్.కె.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన వివిధ పోటీల్లో గెలుపొందిన ఎన్ఎస్ఎస్ కార్యకర్త లకు కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు, శ్రీ విజ్ఞాన వేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి చేతుల మీదగా బహుమతులు అందజేశారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్.కృష్ణ చైతన్య ఉత్తమ వలంటీర్లకు ప్రశంసా పత్రాలందిం చారు. అనంతరం సంఘ సేవకులు చెరుకువాడ రంగసాయిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సహాయ కోఆర్డినేటర్ డాక్టర్ కే.ఎన్.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు

విశాలాంధ్ర - ఏలూరు: నాయక కులస్తులకు సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరుతూ కొమరం భీమ్ నాయక కులస్తుల సంఘం ఆధ్వర్యంలో కామవరపుకోట తహసీల్దార్ కార్యాలయం వద్ద వంటావార్పుతో రిలే నిరాహార దీక్షలు బుధవారానికి మూడవ రోజుకు చేరుకు న్నాయి. ఈ కార్యక్రమానికి సీపీఐ కామ వరపుకోట మండల సమితి సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా సీపీఐ మండల కన్వీనర్ టీవీస్ రాజు మాట్లాడుతూ నాయక కులస్తులకు షెడ్యూల్ తెగలుగా ధ్రువీకరణ పత్రాలు అందితే స్థానిక సంస్థల్లో షెడ్యూల్ తెగలకు కేటాయించిన స్థానాల్లో నాయక్ తెగలు ఆయా స్థానాలు పొందుతారన్నారు. దీనికి కూటమి భాగస్వామ్య పార్టీలు అడ్డుపడుతున్నాయని అన్నారు. సీపీఐ నేత జల్లి విల్సన్ శాసన మండలి సభ్యులుగా ఉన్న కాలంలో శాసన మండలిలో నాయక్ కులస్తులకు షెడ్యూల్ తెగలుగా గుర్తించి ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేయగా శాసన మండలి స్పీకర్ నాటి ప్రభుత్వం కల్పించుకుని కామవరపుకోట ప్రాంతంలో గల నాయక్‌లకు షెడ్యూల్ తెగల సర్టిఫికెట్స్ ఇప్పించామన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నాయక కులస్తుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి అనూష భాగ్యరాజ్, ఏఎంసీ మాజీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యులు గంటా సుధీర్, మాజీ ఉప సర్పంచ్ నెక్కలపూడి సూర్యనారాయణ, నక్కలపూడి గంగాధర్ రావు, బొబ్బిలి డాన్, రాజేష్, లక్ష్మీనారాయణ, కొమరం భీమ్ కులస్తుల సంఘం అధ్యక్షులు రాంబాబు, ప్రధాన కార్యదర్శి మధుబాబు, కోశాధికారి నరసింహారావు, మీసుగుల దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహన

విశాలాంధ్ర - ఏలూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మిషన్ వారు చేపట్టిన జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మానసిక ఆరోగ్యంపై కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ గుత్తా గిరి బాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి వ్యక్తి బహుము ఖంగా వ్యవహరించవలసిన సందర్భంలో మానసిక ఒత్తిడి అనివార్యమైందన్నారు. ఈ ఒత్తిడి రుగ్మతగా మారకముందే మేలుకోవా ల్సిన అవసరం ఉందన్నారు. క్లినికల్ సైకాలజిస్ట్ కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడానికి విద్యార్థులు అనుసరించాల్సిన వ్యూహాలను తెలియజేశారు. అనంతరం మానసిక వైద్య నిపుణులు డాక్టర్ హన్నా కోమలి మాట్లా డుతూ మానసిక రుగ్మతలకు కారణాలను వివరిస్తూ, అధిగమించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను,చర్యలను వివరించారు. కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం విజయకుమార్ సమన్వయం చేయగా సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వర రావు,వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ ఎం రాంబాబు,కే రమేష్,ఎస్ పరమేశ, డాక్టర్ పిఆర్ కావ్యశ్రీ తదితరులు పాల్గొన్నారు.

మురికికూపంలో పాతాళకుంట

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీ గూడెంలోని పాతాళకుంటవాగు సమీ పంలో నివసిస్తున్న ప్రజలు మురికి కూపంలో మగ్గుతూ దుర్భర జీవితాన్ని గడుపుతున్నారు. వర్షపు నీరు ఎర్ర చెరువులోకి వెళ్ళటానికి నిర్మించిన ఈ కాలువ పూడికపడి నీరు వెళ్లకపోవడంతో నిల్వ ఉండి మురికిమయం అవుతు న్నాయి. ఈ కాలువలో వ్యర్థ పదా ర్థాలు వేయటం వల్ల దుర్భరంగా మారింది. ఈ కాలువలో మంచినీటి పైపులైను కూడా ఉంది. ఇది లీకై మురికి నీరు సరఫరా అవుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాలువను మరమ్మతు చేయాలని ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నా పాలకులు, అధికారులు కనికరం చూపటం లేదని ప్రజలు ఆవేదన చెందు తున్నారు. వర్షాలు అధికంగా వస్తే కాలువ ప్రవహించి ఇళ్లను ముంచెత్తు తున్నది. వందలాది ఇళ్ళు ముంపు బారిన పడుతున్నాయి. పాతాళకుంట వాగు సమీపంలో దాదాపు వెయ్యి మంది నివాసం ఉంటున్నారు. ఈ కాలువలోని మురికి వల్ల దోమలు, ఈగలు వ్యాపించి ప్రజలపై ప్రభావం చూపుతు న్నాయి. దీనివల్ల నిత్యం ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఈమధ్యకాలంలో ఈకాలువ దుస్థితి మరింత దారుణంగా ఉంది. వ్యర్థాలతో కాలువ నిండి పోయింది. కనీసం కాలువలో ఉన్న వ్యర్థాలను తొలగించడంలో అధికా రులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ ప్రాంత ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలువలో ఉన్న వ్యర్థాలను, మురికిని తొలగించడానికి అనేక మార్గాలు ఉన్నప్పటికీ అధికారికంగా వీటిని తొలగించడంలో ముందుకు రావడం లేదు. జిల్లా అధికారులు ఈ కాలువను పరిశీలిస్తే పరిస్థితి ఎలా ఉందో అర్థం అవుతుంది. అప్పుడైనా దీనికి మోక్షం కలుగుతుందని ప్రజలు ఆశపడుతున్నారు.

రహదారికి మరమ్మతులు చేయాలి

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : రహదారిపై ఏర్పడిన గుంతలకు మరమ్మతులు చేసి నూతన రహదారి నిర్మించాలని వాహన చోదకులు, పాదచారులు, ద్విచక్ర వాహనదారులు పేర్కొన్నారు. మండలంలో రాజవరం గ్రామంలో జిల్లా పరిషత్ రోడ్డుపై గోతులు ఏర్పడడంతో వర్షపు నీరు గోతులలో చేరి రహదారిపై రాక పోకలు కొనసాగించా లంటే పలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తెలుపుతున్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ ప్రాంతాలలో నూతన రహదారులు నిర్మించాలని ఆదే శాలు జారీ చేసినప్పటికీ, రోడ్లపై ఏర్పడిన గోతులు పాలకులకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మాత్రం కనిపించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలలో రోడ్లపై ఏర్పడిన గోతులకు సంబంధిత అధికారులు మరమ్మతులు చేసి నూతన రహదారులు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

మంత్రి సవితమ్మకు సత్కారం

విశాలాంధ్ర -భీమవరం: ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు అందుకున్న బి.సి సంక్షేమం, జౌళి,వస్త్ర పరిశ్రమ శాఖ మంత్రి సవితమ్మను కృష్ణ బలిజ పూసల వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ చైర్మన్ గంటా త్రిమూర్తులు బుధవారం సత్కరించారు. ఒక కార్యక్రమంలో పాల్గొనడానికి జిల్లాకు విచ్చేసిన మంత్రిని గంటా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ బీసీ వర్గాల అభ్యున్నతి, సామాజిక సమానత్వం కోసం మంత్రి సవితమ్మ చేసిన అద్భుతమైన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు లభించడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పురస్కారం రాష్ట్రానికే గౌరవం తెచ్చిందని, మరిన్ని ప్రజాసేవా కార్యక్రమాలకు ఇది ప్రేరణ ఇస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు అన్నం నాంచారయ్య, విసం జగదీష్, యలమంచిలి శ్రీనివాసరావు, విన్నకోట వినయ్, ఎం. సతీష్, ఇతర కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సుపోషిత్ భారత్ - సాక్ష్యం భారత్

విశాలాంధ్ర- పాలకోడేరు : సుపోషిత్ భారత్ - సాక్ష్యం భారత్ లో భాగంగా బుధవారం పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామపంచాయతీ పరిధిలోని బంటుమిల్లి అంగన్వాడీ కేంద్రం వద్ద ఐసిడిఎస్ సిబ్బందిచే "పోషణ మా" యాక్టివిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ డి. శ్రీలక్ష్మి మాట్లాడుతూ 6 నెలల్లోపు పిల్లలు అందరికి తల్లిపాలు ఇవ్వాలన్నారు. 6 నెలలు నిండిన పిల్లలకు తల్లిపాలతో పాటు అను బంధ ఆహారం ఇవ్వాలని, ఏ వయస్సుకు ఎంత ఆహారం ఇవ్వాలి? ఎన్ని సార్లు ఇవ్వాలి అనే విషయాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ వాణి విజయరత్నం, ఐ సిడిఎస్ సూపర్వై జర్లు పార్వతి, సూర్య కుమారి, అంగన్వాడీ వర్కర్స్ నాగలక్ష్మి, పుష్పతల్లులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్లో వైద్య పరీక్షలు

విశాలాంధ్ర -భీమవరం: గునుపూడి అర్బన్ హెల్త్ సెంటర్లో బుధవారం స్వచ్ఛ అభియాన్ పరివార్ కార్యక మంలో భాగంగా చిన్న పిల్లలు, స్త్రీలు, గర్భవతులు, వివిధ రకాల రోగులను పరీక్షించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో సుమారు 185 మంది పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కె.ఎస్.చక్రవర్తి, డాక్టర్ ఎం.జగదీశ్వరి, సూపర్వైజర్ ఏ.లలిత కుమారి రోగులను పరీక్షించి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరంలో టీడీపీ నాయకులు మాత సురేష్ బాబు, ఎర్ర బాబు, కమల్ శేఖర్, యర్రంశెట్టి రాజేష్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పని గంటల పెంపు ఉపసంహరించుకోవాలి

విశాలాంధ్ర-నూజివీడు టౌన్: పనిగంటల పెంపు తీర్మానాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి చాట్ల పుల్లారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం నూజివీడు పట్టణంలో కార్మికులు ఏఐటీయూసీ నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్లారావు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్‌లుగా మార్చగా రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలను పెంచుతూ శాసన మండలిలో తీర్మానం చేయడం దుర్మార్గమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల శ్రమను దోచిపెడుతున్నారన్నారు. రాత్రి వేళల్లో మహిళలు పనిచేయాలని చెప్పటం సిగ్గుచేటన్నారు. శాసనమండలిలో ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక 13 పని గంటల బిల్లును వెంటనే ఉపసంహరించు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకపోతే రానున్న రోజుల్లో కార్మికులతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేపడతామని పుల్లారావు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బలరాం, వరప్రసాద్, కామేశ్వర రావు, నారాయణ, శ్రీనివాసరావు, ఉపేంద్ర, వెంకటేశ్వర రావు, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు రూ.3 లక్షలు అందజేసిన మంత్రి సారథి

విశాలాంధ్ర -నూజివీడు: దసరా ఉత్సవాల సందర్భంగా నూజివీడు పట్టణంలో వేంచేసి యున్న శ్రీ కోట మహిషా సురమర్దని అమ్మవారిని మంత్రి సారథి తనయుడు తెలుగుదేశం యువ నాయకుడు, నితిన్ సాయి కన్‌స్ట్రక్షన్ అధినేత నితిన్ కృష్ణ దర్శించు కున్నారు. అనంతరం ఉత్సవాలకు మంత్రి ఆదేశాలతో రూ.3లక్షలు నితిన్ కృష్ణ అందిం చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్, వైస్ చైర్మన్ పి.సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటక కేంద్రాలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర -జీలుగుమిల్లి : నియోజకవర్గంలోని పోలవరం ప్రాజెక్టు,పట్టిసీమ, కట్టూరు, గుబ్బల మంగమ్మ, పాపికొండలు ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్ది అక్కడ గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు. బుధవారం అసెంబ్లీ సమావేశాలలో పోలవరం ఎమ్మెల్యే బాలరాజు మాట్లాడారు. నియోజకవర్గంలోని రోడ్లు, కరెంటు ,మంచినీరు, విద్య, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని సూచించారు. ఐటీడీఏ, ట్రైకార్ నిధుల ద్వారా గిరిజనులకు ఉపాధి కల్పించాలని కోరారు. జీవో నెంబర్ మూడును పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. గిరిజన గూడేలను అభివృద్ధి చేయడానికి మరిన్ని విధులు కేటాయించాలని కోరారు. కొయ్యల గూడెంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని అసెంబ్లీలో మంత్రులను కోరారు.

దత్తత గ్రామం పరిశీలించిన మంత్రి పయ్యావుల

విశాలాంధ్ర - నరసాపురం : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దత్తత గ్రామమైన పీఎం లంక లో చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తుందని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం పీఎం లంక గ్రామంలో ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తో కలిసి ఆయన పర్యటించారు. ముందుగా స్కిల్ డెవలప్మెంట్ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం సముద్ర కోతకు గురవుతున్న గట్టును పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో కేశవులు మాట్లాడుతూ కొత్త టెక్నాలజీ వినియోగించి చేపడుతున్న పనులు వల్ల సముద్ర కోతకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గ్రామంలో పెండింగ్ పనులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు.

యూరియా వాడకం తగ్గించాలి

విశాలాంధ్ర - గణపవరం: వరి పండించే రైతులు యూరియా వాడకం తగ్గించాలని తాడేపల్లిగూడెం సహాయ వ్యవసాయ సంచాలకులు గంగాధర్ అన్నారు. బుధవారం గణపవరం మండలం జల్లి కొమ్మర గ్రామంలో జరిగిన పొలం పిలుస్తుంది కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్‌వీఎస్ ప్రసాద్ అధ్యక్షత వహించారు. రైతులకు పలు సూచనలు చేశారు. ఏడీఏ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో యూరియా వాడకం తగ్గించాలన్నారు. నానో యూరియా, నానో డీఏపీ వాడకం పెంచాలని రైతులకు తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే దాళ్వాకు పక్కా ప్రణాళికతో ముందస్తుగా ఎరువులను కోఆపరేటివ్ సొసైటీలు ప్రైవేట్ షాపులు రైతు సేవ కేంద్రాల్లో అందుబాటులో ఉంచుతామని తెలిపారు. పిఎం కిసాన్ అన్నదాత సుఖీభవ పడని వారు తక్షణం జల్లికొమ్మర రైతు సేవ కేంద్రం ఇన్‌ఛార్జిని సంప్రదించాలని తెలిపారు. గతంలో అప్లై చేసిన డ్రోన్ కు సంబంధించిన గ్రూపుకు డ్రోన్ అందజేసినట్టు వ్యవసాయ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ మద్దాల మహంకాళి, కవల రాంబాబు, సత్యనారాయణ ,శ్రీనివాసు, రాంబాబు ,సుబ్బారావు, ఆర్‌ఎస్కే ఇన్‌ఛార్జి సాయి ,మనోజ్ పాల్గొన్నారు.

విత్తనాలు సక్రమంగా అందేలా కృషి

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : రైతుల సంక్షేమానికి కృషి చేయనున్నట్లు జీలుగు మిల్లి సొసైటీ చైర్ పర్సన్ సరిపల్లి సత్యనారాయణరాజు అన్నారు. బుధవారం సొసైటీ వద్ద రైతులతో జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అందించే ఎరువులు, విత్తనాలు సక్రమంగా అందేలా కృషి చేస్తానని తెలిపారు. దీర్ఘకాలిక రుణాలు తీసుకొని చనిపోయిన రైతుల గుర్చి ఏలూరు డిసిసిబి కి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. పోలవరం నియోజకవర్గ జనసేన పార్టీ అధికార ప్రతి నిధి గడ్డమణుగు రవికుమార్ మాట్లాడుతూ గతంలో ఈ సొసైటీ ఎంతో అభివృద్ధి పథంలో నడిచిందని అన్నారు. 169 మంది దీర్ఘకాలిక రుణాలు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఈ విషయమై పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు దృష్టిలో పెట్టగా సంబంధిత అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. వీరికి వన్ టైం సెటిల్మెంట్ అవకాశం కల్పించాలని కోరారు. 26న జరిగే డిసిసిబి సమా వేశంలో పై విషయాలను తీర్మానం చేసి అక్కడ పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ త్రీసభ్య కమిటీ సభ్యులు వనమా వెంకటేశ్వరావు, వెలగల అజయ్, ఇన్చార్జి కార్యదర్శి జ్యోతిర్మయ, రైతులు కోలా ధర్మరాజు, పైడా వెంకటేశ్వరావు, అప్పలరాజు రాము, తదితరులు పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర - గణపవరం: ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడలపై దృష్టి పెట్టాలని గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల కుమారి అన్నారు. బుధవారం కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నిర్మల కుమారి మాట్లాడుతూ 1969 లో మహాత్మా గాంధీ జన్మ శతాబ్ది సంవత్సరంలో భారత ప్రభుత్వం జాతీయ సేవా పథకం ను ప్రారంభించిందన్నారు. ఎన్ఎస్ఎస్ ముఖ్య ఉద్దేశం విద్యార్థుల్లో సేవా భావం దేశభక్తి క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, రక్తదానం, ఆరోగ్య శిబిరాలు, విద్యా సేవలు, స్వచ్ఛభారత్ కార్యక్రమాలు విపత్తు సమయంలో సహాయ కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనే లక్ష్యంగా ఎన్ఎస్ఎస్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే స్వరూపారాణి, కె వి గణేష్ కుమార్ డాక్టర్ జి. వెంకటరమణ, ఎంబి ఎంబి శ్రీనివాసరావు, డాక్టర్ చైతన్య ,డాక్టర్ సిహెచ్ అనురాధ, డాక్టర్ జి. వెంకట్రావు,కె. గిరిబాబు షేక్ మొయిన్ అన్సారి, డాక్టర్ ఎస్ కె పర్వీన్, పి. భాస్కరరావు,టీవీ రమేష్, రాణి దుర్గా బాల, మణికంఠ, శాంతి ప్రసాద్ అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రణాళికాబద్ధంగా సొసైటీ అభివృద్ధి

విశాలాంధ్ర-టి నరసాపురం: ప్రణాళికాబద్ధంగా సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని కె జగ్గవరం సొసైటీ చైర్పర్సన్ బొంతు సత్యనారాయణ తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో మహజన సభ బొంతు సత్యనారాయణ అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ సొసైటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. కె జగ్గవరం గ్రామంలో సొసైటీ 250 గోడౌన్ రిపేరు, అల్లం చర్ల రాజు పాలెం పంచాయితీలో నూతనంగా గోడౌన్ వాటర్ ప్లాంట్, గుడ్లపల్లి గ్రామంలోని గోడౌన్ కు కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయనున్నట్లు ఆయన తెలిపారు. రాజు పోతేపల్లి అడ్డ రోడ్డు వద్ద గల సొసైటీ పెట్రోల్ బంకు వద్ద వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సొసైటీ అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. సంఘ బడ్జెట్ ను సిఇఓ తనగాల వీర వెంకయ్య ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో కామవరపుకోట డిసిసిబి మేనేజర్ నాగేంద్రబాబు, పర్సన్ పొలిమెర వెంకటేశ్వరరావు, అగ్నిపర్తి భిక్షమయ్య, వెలిది గంగాధర రావు, బొంతు అంజిబాబు పలువురు రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి

విశాలాంధ్ర-టి నరసాపురం: రైతుల సంక్షేమం కోసం కృషి చేస్తానని మధ్యాహ్నపు వారి గూడెం సొసైటీ చైర్ పర్సన్ అడపా నాగరాజు తెలిపారు. స్థానిక సొసైటీ ఆవరణలో మహజన సభ చైర్ పర్సన్ నాగరాజు అధ్యక్ష తన బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ 1951 స్థాపించబడి దిన దినాభివృద్ధి చెందుతూ 75 వసంతాలు పూర్తి చేసుకుని ప్రగతి పథంలో పయనిస్తోందని తెలిపారు. సొసైటీ 2218 మంది సభ్యులతో రూ. 2.97 కోట్లు షేరు ధనం కలిగి వుందన్నారు. సంఘ పరిధిలో నూతనంగా పెట్రోల్ బంకు, మినీ కళ్యాణ మండపం ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. జీరో వడ్డీ సంఘ సభ్యుల ఎకౌంట్ లలో జమ చేసినట్లు ఆయన తెలిపారు. సంఘ బడ్జెట్ ను సిఇఓ భుజంగ రావు ప్రవేశపెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ పర్సన్ దాసరి నాగ దుర్గా రావు, ఎంపీటీసీ ఆళ్ళ బాలాజీ పలువురు రైతులు పాల్గొన్నారు.

ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

muthoot HOUSING FINANCE

రిజిస్టర్డ్ ఆఫీస్ : టిసి నం.14/2074-7, ముత్తూట్ సెంటర్, పున్నెన్‌రోడ్, తిరువనంతపురం-695 034, సిఐఎన్ నం : యు65922కెఎల్2010పిఎల్‌సి025624 కార్పొరేట్ ఆఫీస్ : 12/ఎ 01, 13వ అంతస్తు, పరిణీ క్రెసెంజో, ప్లాట్ నం.సి38 & సి39, బంద్రా కుర్లా కాంప్లెక్స్-జి బ్లాక్ (ఈస్ట్), ముంబై-400051, టెలి నం : 022-62728517, Email Id: authorised.officer@muthoot.com

అనుబంధం-4 [(నిబంధన 8(1)] స్వాధీనత ప్రకటన (స్థిర ఆస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (54 ఆఫ్ 2002) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు- 2002 యొక్క నిబంధన 3 తో చదివే సెక్షన్ 13(12) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** యొక్క అధీకృతఅధికారిగా దిగువ సంతకందారు, ఈ కింద ప్రస్తావించిన రుణగ్రహీత(లు) / హామీదారు(లు) లకు డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. డిమాండ్ నోటీసు అందుకున్న తేదీ నుంచి 60 రోజుల గడువు పూర్తయిన తర్వాత కూడా రుణగ్రహీత(లు) / హామీదారు(లు) బాకీ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పేర్కొన్న నిబంధనల యొక్క నిబంధన 8 తో చదివే చట్టం లోని సెక్షన్ 13 (4) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, కింద వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు **లాంఛనప్రాయంగా స్వాధీనపరుచుకున్నట్లు** రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసు ఇవ్వడమైనది.

వ. నం.	ఎల్ఏఎన్/రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేదీ	బకాయి పడిన మొత్తం (రూ.లలో) భవిష్యత్తు వడ్డీ వర్తించును	స్వాధీనత తేదీ
1.	లోన్ఎక్కౌంట్‌నెం. MHFLPROBHI000005016972 1. దొడ్డూరి నగేష్, 2. దొడ్డూరి సత్యనారాయణ, 3. దొడ్డూరి పద్మావతి	03-జులై 2025	02-జులై -2025 నాటికి రూ.10,26,818.82/-	19-సెప్టెంబరు -2025

హామీగా పెట్టిన ఆస్తి(లు)/స్థిర ఆస్తి(లు) వివరాలు: డి.నెం.4-2-69, ఆర్.ఎస్.నెం.207, అసెస్‌మెంట్ నెం. 107400367, లంకాపేట రోడ్, భీమవరం టౌన్ మరియు మునిసిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్, భీమవరం ఎస్ఆర్ఓ పరిధిలో 80 చదరపు గజాల స్థలంలో 680 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించిన ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనం యొక్క ఆస్తి మొత్తంగా. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్ పడమర: భీమనాథం శేషారావు యొక్క ఏసీసీ షెడ్. ఉత్తరం: మార్గం మరియు ప్రభాకర్ చర్చి దక్షిణం: భీమనాథం శేషారావు ఇల్లు.

ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని మరియు ఆస్తితో ఎటువంటి లావాదేవీలైనా పైన వివరించినట్లుగా డిమాండ్ చేసిన మొత్తం మరియు దానిపై భవిష్యత్తు వడ్డీకి గాను **ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్** చార్జికి లోబడి ఉండునని ఇందుమూలంగా ప్రత్యేకించి రుణగ్రహీత/లు/హామీదారు/లు మరియు సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది.

ప్రదేశం: ఆంధ్రప్రదేశ్, తేదీ: 25 సెప్టెంబరు 2025 సం/- అధీకృత అధికారి, ముత్తూట్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

CHANGE OF NAME

I, **Akurathi Pratima W/o Akurathi Damodara Venkata Tulasi Mohan Rao**, Bhimavaram, D.No.27-17-53, ASR Nagar, West Godavari. I have changed my name from **Giduturi Pratima (Old Name)** to **Akurathi Pratima (New Name)** hence forth I am being called **Akurathi Pratima W/o Akurathi Damodara Venkata Tulasi Mohan Rao**, for all purposes.

26న మెగా మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - కడియం : స్వస్థ్ నారి సశక్త్ పరివార్ అభియాన్ 26 శుక్రవారం కడియం సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించనున్నట్లు హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి రత్న మాధురి తెలిపారు. ఈ క్యాంప్ ఉదయం 8.30 గంటలకు ప్రారంభం అవుతుందని, ఈ క్యాంపులో ఎన్సీడీ స్క్రీనింగ్, క్యాన్సర్ స్క్రీనింగ్, గర్భిణీ తల్లి శిశు సంరక్షణ, టీకాలు రక్తహీనతకు స్క్రీనింగ్, మానసిక పరిస్థితిపై స్క్రీనింగ్, మహిళల కోసం హెల్త్ చెకప్ లు, చెవి ముక్కు దంత వైద్య నిపుణులచే పరీక్షలు, ఆయుష్ సేవలు,ఆయుష్మాన్ భారత్ కు సంబంధించిన సేవలు అందుబాటులో ఉంటాయని, ప్రజలు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

గేదెల మృత్యువాతపై రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర -తాళ్లపూడి: శాసన మండలి చైర్మన్ కొయ్యమోషేన్ రాజు తాళ్లపూడి మండలం పెద్దెవం గ్రామంలో జరిగిన గేదెల మృత్యువాత పడ్డ సంఘటనల్లో రైతులను ఆదుకోవాలని, సబ్సిడీ పై గాని, ఇతర ఏదేని పద్ధతి ద్వారా ప్రత్యామ్నాయంగా గేదెలు ను ఏర్పాటు చేయాలని మంత్రి అయ్యన్న పాత్రుడు దృష్టిలో పెట్టారు. దీనిపై మంత్రి స్పందించి, పెద్దెవం సంఘటనలో తీసుకున్న చర్యలు వివరించి, రైతులను ఆదుకుంటామని మరో సారి వెల్లడించారు. అదే గ్రామంలో మరో రెండు గేదెలు అనారోగ్యానికి గురయ్యాయి. నిన్న మొన్నటి వరకు గ్రామంలో గుర్తు తెలియని రోగంతో 33 గేదెలు మృత్యువాత పడ్డాయని రైతులు ఆవేదన పడుతుంటే, గ్రామంలో మరో ఇద్దరి రైతుల గేదెలకు తిరిగి అదే రోగం సోకి నీరసపడ్డాయి. దీనితో గ్రామంలో గేదెల గల రైతులు తిరిగి ఆందోళనకు గురవుతున్నారు. బుధవారం మరో రెండు గేదెల కు అదే రోగం ప్రారంభమైంది.

బార్, రెస్టారెంట్‌ను తొలగించాలి

విశాలాంధ్ర - నిడదవోలు : దళితవాడ సుబ్బరాజు పేటకు, ఎన్టీఆర్ కాలనీకి సమీపంలో ఏర్పాటు చేసిన చైతన్య బార్, రెస్టారెంట్ తొలగించే వరకు మా పోరాటం ఆగదని ప్రజా సంఘాల నాయకులు ఎక్సైజ్ అధికారులను, బార్ నిర్వాహకులను హెచ్చరించారు. నిబంధనలు కు విరుద్ధంగా ఏర్పాటు చేసిన చైతన్య బార్ రెస్టారెంట్ తొలగించాలని డిమాండ్ చేస్తూ సుబ్బరాజుపేట దళితులు, ప్రజా సంఘ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ పిట్టా పద్మావతి మాట్లాడుతూ మద్యం అమ్మకాలతో వచ్చే సంపాదనకు మా పేదకుటుంబాలు ఆర్థికంగా నష్టపోవాలా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత మహిళా సంఘం నాయకురాలు పంబే రామ లక్ష్మీ మాట్లాడుతూ రహదారి ప్రక్కన నిర్జీవన ప్రాంతంలో బార్ ఏర్పాటు చేయ్యటంతో ఆ మార్గంలో వెళ్లే మహిళలు, విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని దాంతోపాటు యువకులు చెడు అలవాట్లుకు లోనయ్యే అవకాశం ఉందన్నారు. కేసనపల్లి పద్మా మాట్లాడుతూ మద్యం మత్తులో అనేక అఘాయత్యాలు జరిగితే ఎవ్వరు బాధ్యత వహిస్తారని తక్షణమే బార్, రెస్టారెంట్‌ను తొలగించకపోతే మహిళలే తొలగిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు, బాబూ జగ్జీవన్ రామ్ సేవా సమితి అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ బైపే రాజేశ్వర రావు, జన విజ్ఞాన వేదిక నాయకులు వై పైడయ్య, బైపే సునీల్ కుమార్, ముప్పిడి సారథి, మత్తి అర్జునుడు, చిట్టా బేబీ, తాడేపల్లి జాన్, కేసనపల్లి తరుణ్ కుమార్ వెంగళ సురేష్ మూర్తి దేవ కిరణ్, ఎల్లే చిన అబ్బులు, రాపాక వెంకటరావు పాల్గొన్నారు.

ఆర్టీసీలో అప్రెంటిస్ దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం రూరల్ : ఐటిఐ విద్యార్హత కలిగి నిరుద్యోగులుగా ఉన్న యువతకు ఏపీఎస్ ఆర్టీసీ మరోసారి తీపి కబురు చెప్పింది. తూర్పు గోదావరి జిల్లాలోని ఆర్టీసీ కొలువులో అప్రెంటిస్‌గా చేసేందుకు దరఖాస్తులకు ఆహ్వానం పలికింది. ఇందుకు సంబంధించి స్థానిక విలేకరులు పత్రిక ప్రకటనను బుదవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా తూర్పు గోదావరి జిల్లా రవాణా అధికారి యేలూరి సత్యనారా యణ మూర్తి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలో ఐటీఐ ఉత్తీర్ణులైన అభ్యర్థులు కోసం తమ సంస్థలో అప్రెంటీస్ ఉద్యోగాలు కోసం దరఖాస్తుల కు ఆహ్వానం పలుకుతున్నమన్నారు. డీజిల్ మెకానిక్, మోటార్ మెకానిక్‌లో అర్హులైన యువత అక్టోబర్ 12 లోగా www.apprenticeshipindia.gov.in వెబ్సైట్‌లో నమోదు చేసుకోవాలని కోరారు. తమకు అందిన దరఖాస్తులకు సంబంధించి తూర్పు గోదావరి జిల్లా అభ్యర్థుల సర్టిఫికెట్లు అక్టోబర్ 14న విజయనగరంలోని జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కళాశాల నందు పరిశీలన జరుగు తుందన్నారు. ఆ సమయంలో ప్రోసెస్సింగ్ ఫ్రీజు నిమిత్తం రూ.118చెల్లించి తగు రశీదును దరఖాస్తుతో జతపరచాలని చెప్పారు. రిజిస్ట్రేషన్ ఫారం, పదోతరగతి, ఐటిఐ మార్కులిస్టులు, కుల ధృవీ కరణ పత్రం (బీసీ, ఎస్సీ,ఎస్టీ)లకు మాత్రమే, నివాస ధ్రువపత్రం, ఎన్సిసి,క్రీడా పత్రాలు, ఆధార్, పి హెచ్ సి పత్రం,బయో డేటా, ఎక్స్ సర్వీస్ (తండ్రి ధృవీకరణ) పత్రం, పోస్టల్ చిరునామా అందజేయాలనీ సూచించారు. సమాచారం కోసం 08922294906 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర -దేవరపల్లి: దేవరపల్లిలో గల డాక్టర్ సుమంత్ మల్టీ స్పెషల్ హాస్పిటల్‌లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా 26 27 28 తేదీలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రాజమండ్రి కిమ్స్ బొలి నేని హాస్పిటల్ జోడ ఫౌండేషన్ మరియు లైన్స్ క్లబ్ దేవరపల్లి ఆధ్వర్యంలో ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహి స్తున్నట్లు దేవరపల్లి సుమంత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ కే సుమంత్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సుమంత్ మాట్లాడుతూ15 మంది పైగా వైద్యనిపుణులు ఈ శిబిరంలో వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. చిన్నపిల్లల నుండి అన్ని వయసుల వారికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ అవకాశాన్ని దేవరపల్లి పరిసర ప్రాంత ప్రజలు వినియోగిం చుకోవాలని డాక్టర్ సుమంత్ కోరారు.

ఆలయ అభివృద్ధికి విరాళం

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి దేవరపల్లికి చెందిన అనిశెట్టి శ్రీనివాస్ ఉమా కుమారి దంపతులు తమ కుమా రుడు ప్రసన్నకుమార్ పుట్టినరోజు సందర్భంగా బుధవారం ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు, కమిటీ సభ్యులకు రూ.50 వేల116లు విరాళాన్ని అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ అంబటి శ్రీనివాసరావు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు గుడ్ల వెంకటేశ్వరావు, గేలం వెంకటేశ్వరరావు ఆలయం అర్చకులు కేశచార్యులు, దుర్గాప్రసాద్, ఆశీర్వచనాలు అందజేశారు.

నేడు ఘాట్‌ల క్లీనింగ్: జేసీ

విశాలాంధ్ర - రాజమండ్రి సిటీ : స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఘాట్‌లను శుభ్రపరచనున్నట్లు అదనపు కమిషనర్ పి.వి.రామ లింగేశ్వర్ తెలిపారు. ఆర్ఎంసీ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమ నిర్వహణపై నగరపాలక సంస్థ కార్యాల యంలోని తన ఛాంబర్లో అన్ని శాఖల విభాగాధిపతులతో బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ స్వచ్ఛత కార్యక్రమంలో ప్రతిఒక్కరినీ భాగస్వాములను చేయాలని ఈ సందర్భంగా సూచించారు. ప్రతి రోజు ఒక్కో థీమ్‌తో ముందుకు వెలు తుండగా.. నిర్దేశించిన తేదీలలో షెడ్యూల్ ప్రకారం

కార్యక్రమాల నిర్వహణకు వివిధ శాఖల సమన్వయం ఎంతో ముఖ్యమని చెప్పారు. ప్రజల భాగస్వామ్యంతో శ్రమదానాలు నిర్వహించి నగరంలోని అన్ని ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలని.. తద్వారా ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నిర్మించుకోవచ్చన్నారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఘాట్‌ల క్లీనింగ్‌కు పిలుపునిచ్చినట్లు అదనపు కమిషనర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ సహా ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థలు కార్యక్రమంలో పాల్గొంటారని.. కనుక 'ఏక్ దిన్ - ఏక్ గంట - ఏక్ సాత్' నినాదంతో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఇందుకు కావలసిన పరికరాలు, సామాగ్రిని ముందుగానే సిద్ధంగా ఉంచుకోవాలని విభాగా ధిపతులకు సూచించారు. అనంతరం వార్డు సచివాలయ కార్యదర్శులకు టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి కార్యక్రమ నిర్వహణ, తీసుకోవ లసిన చర్యలపై దిశానిర్దేశం చేశారు. సమావేశంలో డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకట రమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ (ఇంఛార్జి) రీటా, ఈఈ మదర్సా అలీ, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, సీఎంఎం రామలక్ష్మి, ఏసీపీ నాగవల్లి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి :ఎంపీ

విశాలాంధ్ర-దేవరపల్లి: విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలు ఆశయాల అనుగుణంగా వ్యవహరించి జీవితంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని అప్పుడే భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు ఇమిడింపబడతాయని రాజ మహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పేర్కొన్నారు. దేవరపల్లిలో ఆనంద్ ఎడ్యుకేషనల్ జూనియర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాజమహేంద్ర వరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులు కలలు కనండి సహకారం చేసుకోండి అని పిలుపు నిచ్చారు. ప్రతి విద్యార్థి విద్యలో క్రమశిక్షణ అలవర్చుకొని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ విద్యార్థులపైనే ఉందని ప్రతి విద్యార్థి కృషి పట్టుదలతో చదివి దేశానికి మీ జన్మస్థానానికి గురువులకు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావా లన్నారు. భారతదేశాన్ని విశ్వగురువుగా తీర్చితెర్చటానికి మీ పాత్ర ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా భారతదేశ ప్రపంచం లోనే ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం నాలుగవ స్థానంలో ఉందని త్వరలో మూడవ స్థానంలోకి వస్తుందన్నారు. గత పది సంవత్సరాల క్రితం భారతదేశం ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉందని ఆమె గుర్తు చేశారు. భారత ప్రధాన మంత్రి భారత దేశ ప్రజలకు ముఖ్యంగా బడుగు బలహీన వర్గ ప్రజలకు రైతులకు వారి కొనుగోలు శక్తి పెరగటానికి ఆర్థిక వ్యవస్థ మెరుగుపరచడానికి దసరా కానుకగా జీఎస్టిని 18 శాతంతో పాటు ఐదు శాతానికి తగ్గించా రన్నారు. జీఎస్టి తగ్గింపు వలన 36 రకాల వస్తువుల తగ్గాయన్నారు. దేవరపల్లిలో 32 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన కళాశాల అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రస్తుతం విద్యార్థులకు అనేక మౌలిక సదు పాయాలు కల్పిస్తూ విద్యా ప్రమాణాలు పెంపొందించడానికి కృషి చేస్తున్న కళాశాల వ్యవస్థాపకుడు దొడ్డికర్ల సువర్ణ రాజును ఎంపీ పురందేశ్వరి అభినం దించారు. ఈ సందర్భంగా విద్యలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అధ్యాపకులకు జ్ఞాపకాలు మెమెం టోలు అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షుడు విక్కీ నాగేంద్ర మాట్లాడుతూ విద్యార్థులు మహనీయుల ఆదర్శాలను ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని విద్యలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాల కరస్పాండెంట్ వ్యవస్థాపకుడు డి సువర్ణ రాజు మాట్లాడుతూ 1994లో మెట్ట ప్రాంతమైన దేవరపల్లిలో డిగ్రీ అండ్ పీజీ కళాశాలను ఏర్పాటు చేసి అంచెలంచలుగా 2017లో జూనియర్ అండ్ ఒకేషనల్ కోర్సులు తీసుకురావడం జరిగిందన్నారు 1994లో కళాశాల ప్రారం భంలో కేవలం 24 మందితో కళాశాల ప్రారంభించామని ప్రస్తుతం 1600 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తు న్నారని తెలిపారు. 32 సంవత్సరాల లో 14,000 మంది విద్యార్థులు వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో స్థిరపడ్డారని గుర్తు చేశారు. అనంతరం ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరిని ఘనంగా సత్కరించి జ్ఞాపకాలను కళాశాల చైర్మన్ డి మేరీ కమల కరస్పాండెంట్స్ సువర్ణరాజు అధ్యాపకులు ఏవో ఆనంద ప్రసాద్ జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి మాజీ ఎంపీపీ మురళి అజిత్ కుమార్ , జనసేన పార్టీ నాయకురాలు ముద్రగడ క్రాంతి, దేవరపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆంద్రు అనిల్, గోపాలపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొర్లపాటి రాము, దేవరపల్లి సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు, దేవరపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు కోలా రామకృష్ణ పాల్గొన్నారు.

పార్లమెంట్ సభ్యురాలు దగ్గుపాటి పురందేశ్వరి చేతుల మీదుగా బీహెచ్ఎస్ఆర్ అండ్ వివిఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాల పీఆర్ఓ చిన్నం వెంకటేశ్వర్లు జ్ఞాపికను అందుకున్న దృశ్యం.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర – గోపాలపురం : ప్రతి మహిళ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి కుటుంబ ఆరోగ్యానికి తోడ్పడాలని డాక్టర్ నవీన్ తెలిపారు. బుధవారం మండలంలోని సంజీవపురం గ్రామపంచాయతీలో స్వస్థనరి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులను ఉద్దేశించి డాక్టర్ నవీన్ మాట్లాడుతూ సంపూర్ణ పౌష్టికాహారంతో పాటు మహిళలు ఉండే ఆరోగ్య సమస్యల విషయంలో వైద్యులను సంప్రదించి మెరుగైన ఆరోగ్యం పొందాలన్నారు. దొండపూడి సెక్టార్ పరిధిలోని ఐసిడిఎస్ సిబ్బంది సమతుల పౌష్టికాహారంలో భాగంగా స్టాల్‌ను ఏర్పాటు చేసి గర్భిణులకు తగిన సూచనలు ఇచ్చారు. ఈ క్యాంపులో షుగర్ బీపీ హిమోగ్లోబిన్, ఇతర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ జెవి రమణ, హెల్త్ సూపర్వైజర్లు త్రిమూర్తులు ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం

E.P.No.125/2019
O.S.No. 671/2015

Between:
కోనాల రామకృష్ణారెడ్డి ...DHR
AND
జక్కుపు సత్యరాణి, W/o. శ్రీనివాసరావు, వయస్సు 39 సం॥లు, హిందువు D.No. 85–9–13/3, దుర్గగుడి వీధి వి.ఎల్. పురం, రాజమహేంద్రవరం ...JDR

పై నంబరు E.P. గ్రంథంలో యిస్తిహారు షెడ్యూలు దాఖలా JDR కి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని **దీ. 10-10-2025వ తేదీన పైకోర్టు వారి ఎదుట శ్రీ కోర్టు వారిచే ఉదయం 10.30 ని॥లకు** వేలం వేయబడును. ఆసక్తి గలవారు హాజరై పాడుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

East Godavari District, Rajanagaram Sub-Registry, Rajanagaram Mandal, Diwan Cheruvu Village and Panchayat limits, Palacharla Revenue village Zeroyiti dry land situated in R.S.No.914/1 out of full extent of Ac. 14-32 cents sub divi- sion RS No. 914/1A out of full extent of Ac 14-32 Cents Sub Divisioned RS No. 914/1A out of full extent of Ac 0.98 cents and RS No. 914/1B full extent of Ac 0.98 cents both in total Ac 1-96 cents which was divided into plots, out of which Plot No.3 consisting of 550 Sq. Yards on Eastern side of 183.33 Sq. Yards vacant site with in the following boundaries.

EAST: Layout Plot No.4, 55 feet. **SOUTH:** Land of others 33 feet. **WEST:** Remaining Land in this Plot 55 feet. **NORTH:** Layout 24 feet width of Road 30 feet.

DHR విలువ: రూ. 4,00,000/-
అమీనా విలువ : రూ. 6,50,000/-
మార్కెట్ విలువ రూ. 17,41,635/-
JDR విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

తాడిచర్ల శ్రీనివాసరావు
వి. సత్యమూర్తి
అడ్వకేట్స్, రాజమహేంద్రవరం
సెల్: 96520 11520

మహిళల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర – రాజానగరం : మహిళలు సంరక్షణే ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ధ్యేయమని కడియం రైల్వే అడ్వైజరి బోర్డు సభ్యులు బొమ్ముల సతీష్ అన్నారు. మండలంలోని పాలచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో డాక్టర్ బెనెడిక్ట్ నేతృత్వంలో స్వస్థ్ నారీ –సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం జరిగిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మహిళలు తమ వ్యక్తిగత ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పౌష్టికాహారంతో కూడిన మంచి ఆహారం తీసుకోవడం ద్వారా అనారోగ్యం బారినపడి వారి సంఖ్య తగ్గుతుందన్నారు. మానసికంగా, శారీరకంగా స్త్రీలు దృఢంగా ఉన్నప్పుడే ఆ కుటుంబం తద్వారా గ్రామం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. పాలచర్ల పి.హెచ్.సి ప్రధాన వైద్యులు డాక్టర్ బెనెడిక్ట్ మాట్లాడుతూ వైద్య శిబిరంలో మొత్తం 135 మందికి వివిధ వైద్య పరీక్షలు నిర్వహించగా వారిలో 125 మందికి రక్త పరీక్షలు,107 మందికి బి.పి,107 మందికి షుగర్,69 మందికి క్యాన్సర్,58 మందికి టి.బి ఆరోగ్య పరీక్షలు,చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు, హెమో గ్లోబిన్ స్థాయి పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో లాలచెరువు గ్రామ టీడీపీఅధ్యక్షులు రాయుడు శ్రీనివాస్(శ్రీను), మాజీ సర్పంచ్ మెట్ల ఏసుపాదం, కూటమి నాయకులు జుత్తుగా ప్రకాష్, చీర్ల రవీంద్రనాథ్, కదా ప్రసాద్,సౌజన్య మనో వికాస్ సంస్థ అధినేత కప్పల శంకరరావు, మద్దుల వినోద్,బొర్ర బాలు,వైద్యులు, ఆరోగ్య సిబ్బంది మీనాక్షి రాజేశ్వరి,అంగన్వాడి మహమ్మద్ కరీ మున్నీసా, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

సేవలు అభినందనీయం

విశాలాంధ్ర – గోపాలపురం : గ్రామీణ పల్లె ప్రాంతాల పేద ప్రజలకు మానవతా సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎస్సై పి మనోహర్ అన్నారు. బుధవారం మండలంలోని వాదాలకుంట గ్రామంలో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆశ్రమం హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగావైద్య శిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సై మనోహర్ మాట్లాడుతూ మానవత సేవా సంస్థ గోపాలపురం శాఖ ఆధ్వర్యంలో సభ్యుల ఆర్థిక చేయూతతో పేద విద్యార్థులకు విద్య, వైద్యం, ప్రజారోగ్యం వంటి సేవా కార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమని కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఈ సేవా కార్యక్రమాలను ఉపయోగించుకుని అందరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మానవత సంస్థ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే మానవత ధ్యేయమని అన్నారు. వెదుళ్ల కుంట గ్రామానికి చెందిన జేష్ట జ్ఞానేశ్ చౌదరి గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్ ఈ క్యాంపులో స్వచ్ఛందంగా వచ్చి ఉచిత సేవలు అందించడం హర్షనీయమన్నారు. 195 మంది వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు. 15 మందిని మెరుగైన వైద్య నిమిత్తం ఆశ్రమం ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవత మండల అధ్యక్షులు రాపాక ఫణి కిషోర్, కో చైర్మన్ నెల్లి చంద్రశేఖర్, ట్రెజరర్ గడా జోగేంద్ర ప్రసాద్, కృపా వరప్రసాద్ రెడ్డి, కుక్కల కీర్తి కుమార్, వడ్లమూడి రమేష్, కాకర్ల శ్రీరామ్, ఎల్లిన కిరణ్ భాస్కర్, ఉండవల్లి రామకృష్ణ, జజ్జవరపు ప్రసాద్, జజ్జవరపు రాజు, ఉండవల్లి శేషగిరి పాల్గొన్నారు.

మెరుగైన సేవలే కేసీబీఎస్ లక్ష్యం : కోసూరి

విశాలాంధ్ర – కాకినాడ : సహకార రంగంలో ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్న కెసిబిఎస్ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ది. కాకినాడ కో–ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కోసూరి శ్రీనివాస సత్యనారాయణమూర్తి పిలుపునిచ్చారు. స్థానిక సినిమా రోడ్ సూర్య కళామందిరం ఆవరణలోని కెవిఆర్‌కె రావు హాల్లో బుధవారం సాయంత్రం కేసిబిఎస్ సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత సంస్థ అధ్యక్షుడు కోసూరి తోపాటు డైరెక్టర్లు సమావేశాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు కోసూరి మాట్లాడుతూ చిన్న సంస్థగా ఏర్పాటైన కెసిబిఎస్ అతి తక్కువ కాలంలోనే ఖాతాదారుల మన్ననలు చూరగొని ఉన్నత స్థాయికి ఎదిగిందన్నారు. ఖాతాదారుల ఆకాంక్షలకు అనుగుణంగా మరిన్ని మరిగైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సంస్థ ఉపాధ్యక్షుడు రెడ్డి వీర రాజేంద్ర కుమార్ మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన కేసిబిఎస్ ఇటీవలే శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుందన్నారు. సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి మరింత అంకితభావంతో పనిచేసి సంస్థ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కేసిబిఎస్ ఉన్నతికి భాగస్వాములైన సభ్యుల కోసం ఆరోగ్య శిబిరాలతో పాటు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. కెసిబిఎస్ మేనేజర్ టీ నగేష్ స్వాగతోపన్యాసం చేసి అతిథులను వేదికపైకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సభ్యుల సందేహాలను నివృత్తి చేశారు. సమావేశంలో కేసిబిఎస్ కార్యదర్శి ముమ్మిడి గోవిందు, డైరెక్టర్లు ముత్తా మధు, ఒబిలిశెట్టి బుచ్చిరాజు శివ బాలయోగి, కోసూరి లక్ష్మీ ప్రసాద లావణ్య సంస్థ ఉద్యోగులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

దాబాల వద్ద యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం

విశాలాంధ్ర – గండేపల్లి : 16వ నెంబర్ జాతీయ రహదారి దాబా హోటల్లో వద్ద వాహనాల పార్కింగ్‌పై పోలీస్ వ్యవస్థ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకుంటున్నట్లు జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వైఆర్‌కె శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా గండేపల్లి మండలం తాళ్లూరు 16వ నెంబర్ రహదారిపై ఉన్న ఒక దాబా హోటల్ వద్ద యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం బిగించినట్లు తెలిపారు. ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం ద్వారా పార్కింగ్ పరిమితికి మించి వేసిన ఎడల సైరన్ మ్రోగుతూనే ఉంటుందని తద్వారా వాహన చోదకులు తగు జాగ్రత్తలు తీసుకుని అనుమతులు లేని ప్రదేశాలలో వాహనాలను నిలుపుదల చేయడం తగ్గుతుందన్నారు. యాంటీ పార్కింగ్ లేజర్ సిస్టం విజయవాడకు చెందిన కేవై సొల్యూషన్స్ వారి ద్వారా సాఫ్ట్వేర్ డెవలప్ చేయించి మొదటిగా ప్రయోగాత్మకంగా గండేపల్లి మండలం తాళ్లూరు జాతీయ రహదారిపై ఒక హోటల్ వద్ద నిర్మించడం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని పని విధానాన్ని బట్టి జాతీయ రహదారి వెంబడి దాబా హోటల్లో వద్ద ఈ విధానాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

కార్మికులను ఆదుకోవడం యూనియన్ బాధ్యత

విశాలాంధ్ర–దేవరపల్లి: ఆపదలో ఉన్న కార్మికులను ఆదుకోవడానికి కార్మికుల హక్కులకు భంగం కలిగినప్పుడు ఆ కార్మికులకు అండగా ఉండడం యూనియన్ సభ్యుల బాధ్యతని దేవరపల్లి మండల లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఈర్లగడ్డ ఆకాష్ ప్రగతిశీల కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే మస్తాన్ అన్నారు. దేవరపల్లి మండలం లారీ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఉప్పే ప్రసాద్ ఇటీవల కాలంలో అనారోగ్యానికి గురై విధులకు హాజరుకాని పరిస్థితిలో ఉండడంతో అనారోగ్య సమస్య ఆర్థిక ఇబ్బందులతో శతమతమవుతున్న అతని పరిస్థితి గమనించి లారీ వర్కర్స్ యూనియన్ సభ్యులు సహకారంతో ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని యూనియన్ ద్వారా బుధవారం యూనియన్ నాయకులు అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ లారీలు ప్రైవేటు ట్రావెల్స్ ఇతర మోటార్ వాహనాలపై పనిచేస్తున్న డ్రైవర్ల అందరికీ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎలిపిన రాజు గుమ్మడి కృష్ణ పటాన్ ఇస్సాకు అహ్మద్ లారీ డ్రైవర్స్ పాల్గొన్నారు.

రక్తదానం చేయండి ప్రాణాలు కాపాడండి

విశాలాంధ్ర – గోపాలపురం : రక్తదానం చేసి ఆపదలో ఉన్న ప్రాణాలను కాపాడడం మనిషి కనీస ధర్మమని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపరింటెంట్ డాక్టర్ చైతన్య రాజు తెలిపారు. బుధవారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు జాతీయ రక్తదాన దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చైతన్య రాజు మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో పలు రకాల రోగాల బారిన పడి బ్లడ్ బ్యాంకులను ఆశ్రయిస్తున్నారన్నారు. కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్న కారణంగా రక్తం కోసం పరుగులెత్తే పరిస్థితి దాపురిస్తుందన్నారు. అటువంటి వారిని రక్షించేందుకు ప్రభుత్వం క్యాంపులు నిర్వహించి రక్తాన్ని సేకరిస్తుందని అవసరమైన సందర్భాలలో బ్లడ్ బ్యాంకుల నుంచి ఉచితంగానే రక్తాన్ని సేకరించి ప్రాణాలు రక్షించేందుకు ఉపయోగపడు తుంద న్నారు. నేడు నిర్వహించిన కార్యక్రమంలో 17 మంది తమ రక్తాన్ని దానంచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎ.ఎల్‌టిలు రాజశేఖర్, రాజేష్, కిషోర్, మణికంఠ పాల్గొన్నారు.

దేవి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర – అమలాపురం : అమలాపురం రూరల్ మండలం పాత బందారులంక శ్రీ భువనేశ్వరి సమేత త్రయంభ కేశ్వర స్వామి ఆలయంలో పవిత్ర దేవి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. 3వ రోజు పూజ శ్రీ కాశిన సత్య బ్రాహ్మనుడు, అన్నపూర్ణ దేవి అవతారం అనంతరం ప్రసాద వితరణ జరిగినది. శ్రీ శైలం మాజీ ట్రస్టీ చింతా శంకర మూర్తి, చంద్రకళ దంపతులు పాల్గొన్నారు.

శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - కరప : కరప మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం సలాది వెంకట శ్రీనివాసరావు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీనివాసరావు ఎంపీడీవోగా పూర్తి బాధ్యతలు నిర్వహించేందుకు ప్రమోట్ చేయడంతో నేడు ఎంపీడీవోగా బాధ్యతలు తీసుకున్నారు. పెంకె సత్తిబాబు, ఏవో నరసింహం, కార్యాలయ సిబ్బంది సుబ్రమణ్యం, పంచాయతీ కార్యదర్శులు పి వీరభద్రరావు, వారిజ, బ్రహ్మానందం, నిర్మలాదేవి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

విశాలాంధ్ర - మండపేట : సీసీ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి అన్నారు. పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. 8వ వార్డులో బీపీఎస్ గ్రాంట్ రూ.4.10 లక్షలతో నిర్మిస్తున్న సీసీ డ్రైన్ పనులను, 19వ వార్డులో రూ.9.40 లక్షలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. కాంట్రాక్టర్లకు నాణ్యత ప్రమాణాలు పాటించి త్వరగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం 25వ వార్డులో వేంచేసియున్న శ్రీ విజయదుర్గ అమ్మవారిని దర్శించుకుని, దేవి నవరాత్రులలో భాగంగా అన్నపూర్ణ దేవి అలంకరణలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాలలో వైస్ చైర్మన్ వేగుళ్ళ నారయ్య బాబు, మున్సిపల్ డిఈ కే శ్రీనివాస్, కౌన్సిలర్ మండపల్లి రవికుమార్, కొడమంచిలి భాస్కరరావు, మండపల్లి సుధాకర్, దార్ల అబ్రహం అధికారులు, సిబ్బంది, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు

విశాలాంధ్ర - గండేపల్లి : ఆదిత్య విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో సామాజిక సేవాభావన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాగుణం పెంపొందించడానికి ఒక వేదికగా నిలిచింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిప్యూటీ ప్రో చాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి ఎన్ఎస్ఎస్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యొక్క మోటో No Me, But Youను గురించి వివరించారు. విద్యార్థులు సమాజానికి అంకితభావంతో సేవ చేయడం ద్వారా దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. తరువాత స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా డి కిషోర్ ప్రసంగిస్తూ, ఎన్ఎస్ఎస్ ద్వారా విద్యార్థులు నాయకత్వం, క్రమశిక్షణ, సమాజం పట్ల జాగృతి వంటి విలువలు అలవర్చుకుంటారని వివరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు ప్రశంసా పత్రాలు అందజేయగా, ఎన్ఎస్ఎస్‌లో రెండు సంవత్సరాల సేవలు పూర్తిచేసిన వాలంటీర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమం విజయవంతంగా జరిగేందుకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు బి రాంబాబు, డా బివి వీరాంజనేయులు, ఎల్ పరిణయ సహకరించారు.

183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటునకు ప్రతిపాదనలు : ఆర్డీవో

విశాలాంధ్ర - కాకినాడ : రేషనలైజేషన్ ప్రక్రియలో భాగంగా జిల్లాలో కొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించామని జిల్లా రెవెన్యూ అధికారి జె వెంకట్రావు తెలియజేసారు. బుధవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి ఎన్నికల కమీషన్, రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టిన పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్, ఓటరు జాబితాల స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్, జాబితాలలో మార్పులు, చేర్పులు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తు ఫారమ్‌ల పరిష్కారం, బూత్ స్థాయి అధికారుల శిక్షణ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఓటరు జాబిల స్పెషల్ ఇన్టెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ చేపట్టామని తెలిపారు. 2002లో నిర్వహించిన ఎస్ఐఆర్ ఓటరు జాబితాల రిఫరెన్స్‌గా ప్రస్తుత ఎస్ఐఆర్ జరుగుతోందని, ఈ నెలాఖరునాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయనున్నామని తెలిపారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలో పోలింగ్ స్టేషన్ల రేషనలైజేషన్ ప్రక్రియను నిర్వహించి పోలింగ్ స్టేషన్ల పేరు మార్పులు, లొకేషన్ మార్పులు, ఓటర్ల సంఖ్య గరిష్ట పరిమితి 1150గా కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసామన్నారు. ఈ ప్రతిపాదనలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో చర్చించి, వారి సూచనల మేరకు అవసరమైన సవరణలతో ఎన్నికల కమీషన్ ఆమోదం కొరకు సమర్పిస్తున్నామన్నారు. రేషనలైజేషన్‌లో భాగంగా జిల్లాలో 81 పోలింగ్ కేంద్రాలకు లొకేషన్ మార్పులు, 275 కేంద్రాలకు పేర్ల మార్పులు, కొత్తగా 183 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించడం జరిగిందని, ఈ మేరకు జిల్లాలో ప్రస్తుతం ఉన్న 1640 పోలింగ్ కేంద్రాల సంఖ్య రేషనలైజేషన్ అనంతరం 1823కు పెరుగుతోందని తెలిపారు. అధికారికంగా డోర్ నెంబరు లేని ఓటర్లకు డోర్ నెంబరు జీరో అని నమోదు చేయడం జరుగుతుందన్నారు. డోర్ నెంబరు లేని కారణంగా అర్హులైన వారెవరూ ఓటు హక్కు కోల్పోరని, వారికి నోషనల్ డోరు నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇంటింటి సర్వేలో బిఎల్ఓలతో ఇంటి నెంబర్లను నిర్ధారించి ఓటరు డేటాబేస్‌లో నమోదు చేయాలని ఈఆర్ఓలు, ఎఈఆర్ఓలను ఆదేశించామని తెలిపారు. జిల్లాలో బూత్ స్థాయి అధికారులకు ప్రత్యేక శిక్షణ కల్పిస్తున్నామని, అదే రీతిలో రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కల్పిస్తామన్నారు. ఇందుకు జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు తమ బూత్ స్థాయి ఏజెంట్ల నియామకాలను పూర్తి చేసి వారి జాబితాలను సత్వరం అందజేయాలని డిఆర్ఓ కోరారు. జిల్లాలో ఫారమ్-6,6ఏ,7,8 ద్వారా అందిన 908 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని, వీఆర్ఓలతో ప్రతి వారం వీటిపై సమీక్షించి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈ సమావేశంలో రాజకీయ పార్టీల ప్రతినిధులుగా టివి సాంబీ(ఆప్),ఎస్ అప్పారావు (బిఎస్పి), సిహెచ్.రమేష్ బాబు (బిజెపి), కరణం ప్రసాదరావు (సిపిఐ-ఎం), పోలిశెట్టి శ్రీనివారావు (ఐఎన్‌సి), గదుల సాయిబాబు (టిడిపి), ఆర్ వెంకటేశ్వరరావు (వైఎస్ఆర్‌సిపి), ఎవివిఎస్ నారాయణ (జనసేన) ఎలక్షన్ సూపరింటెండెంట్ యం జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

ఇండోర్,అవుట్ డోర్ స్టేడియాలు నిర్మించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - మండపేట : మండపేట నియోజకవర్గంలో యువత, విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణం లో ఆటలు ఆడటానికి సరిపడిన క్రీడా ప్రాంగణాలు లేవని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అసెంబ్లీలో పేర్కొన్నారు. అసెంబ్లీలో ఆయన సూచన ప్రకారం, మండపేట పట్టణంలో ఇండోర్, అవుట్‌డోర్ స్టేడియంలు లేవన్నారు. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్యం కోసం చక్కగా వివరించారన్నారు. సుమారు మూడున్నర లక్షల జనాభా ఉన్న మండపేట నియోజకవర్గంలో ఎటువంటి సౌకర్యాలు లేవన్నారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రం మండపేటలో ఇండోర్ అవుట్ డోర్ స్టేడియంలో, అలాగే రాయవరం మండల కేంద్రం రాయవరంలో ఒకటి, కపిలేశ్వరపురం మండలం ప్రధాన కేంద్రం కపిలేశ్వరపురంలో ఒక స్టేడియం ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. ఆర్నెల్ల క్రితం ఇదే అంశాన్ని ప్రస్తావించడం జరిగిందన్నారు. జీరో అవర్లో తాను అడిగిన ప్రశ్నలకు ఎటువంటి సమాధానం రాలేదని పేర్కొన్నారు. కనీసం నోటీసు తీసుకున్నట్లు మంత్రులు చెప్పడం లేదని కూడా సభ దృష్టికి తెచ్చారు. అదేవిధంగా మండపేట నియోజకవర్గంలోని రోడ్ల సమస్యపై అసెంబ్లీలో గళమెత్తారు. మండపేట నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బీ రోడ్ల దగ్గరనుంచి పంచాయతీ రోడ్ల వరకూ అన్ని దెబ్బతిన్నాయని సభ దృష్టికి తీసుకువచ్చారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆర్ అండ్ బీ అధికారులు భారీగా నిధులు ఖర్చు చేసి మరమ్మతులు చేసినప్పటికీ, పల్లపు ప్రాంతం కావడంతో వర్షాల వల్ల రోడ్లు మళ్లీ దెబ్బతిన్నాయని వివరించారు. వెంటనే రోడ్ల పునర్నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వేగుళ్ల ప్రభుత్వాన్ని కోరారు.

మహిళల బలోపేతమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర - కాకినాడ, రామచంద్రపురం : స్త్రీని స్వశక్తితో బలో పేతం చేయడమే లక్ష్యంగా స్వస్థనారి సస్టిక్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని 11వ వార్డు కౌన్సిలర్ కేతా సుజాత తెలిపారు. బుధవారం బ్రాడీపేట 5 వదవ సచివాలయం యూపీ హెచ్సీ నందు స్వస్థి నారి స్వస్తిక్ పరివార అభియాన్ వైద్య పోషకాహార శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ సుధీర్ వైద్య బృందం మహిళలకు అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వార్డ్ కౌన్సిలర్ మాట్లాడుతూ మహిళలకు అందుబాటులో ఉన్న సమయాన్ని తగు రీతిలో ప్రాధాన్యతా క్రమంలో గడపడం, దిన చర్యలో శారీరక శ్రమకు ప్రాధాన్యం ఇవ్వడం, టెక్నాలజీ వాడుతూ తేలికగా పని చేయడం అలవర్చుకోవాలన్నారు. . వైద్యులు డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ మహిళలు తమ పని ఒత్తిడిలో తగు పోషకాహారాన్ని తీసుకోవడంలో విఫలం అవుతూ ఉంటారన్నారు. అందరూ తిన్న తర్వాత మిగిలిన దానిని తిని తమ అనారోగ్యాలను కొని తెచ్చుకుంటారన్నారు. సమతుల్య పోషకాహారం తీసుకోవడం, పోషకాహార లోపాలను గమనించి ఆహార అలవాట్లు మార్చు కోవడం, ప్రతి రోజు తగు నీటిని తాగడం, బరువును అదుపులో ఉంచుకోవడం, పోషకాహారాన్ని మాత్రమే తినడం ఫాస్ట్ ఫుడ్ వాడకాన్ని తగ్గించడం, శరీర స్వభావాన్ని బట్టి ఆహారం ఎంపిక చేసుకోవడం లాంటి జాగ్రత్తలు తీసుకుంటూ మహిళలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలన్నారు. మహిళలు తమ జీవనశైలిని తగు రీతిలో మార్చుకుంటూ, పోషకాహారం తీసుకుంటూ, కుటుంబ శ్రేయస్సుతో పాటు తమ ఆరోగ్యం పరిరక్షించు కుంటూ ఇతరులకు మార్గ దర్శకులుగా నిలుస్తూ, ఆదర్శ మహిళగా దూసుకుపోతూ, సామాజిక చైతన్యాన్ని కలుగజేస్తూ, వృత్తిలో రాణిస్తూ ముందుకు సాగడానికి ప్రతిన బూనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ వైద్య సిబ్బంది, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

స్వస్త్ నారి- సశక్తి పరివార్ అభియాన్

విశాలాంధ్ర - కరప : కరప మండలం గొడ్డటి పాలెం గ్రామంలో సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు ఆధ్వర్యంలో కరప పిహెచ్సీ డాక్టర్ డాక్టర్ అఫ్రోజ్ సౌజన్యంతో స్వస్తనారి -సశక్తి పరివార్ అభియాన్ మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోన అనూష ఆంజనేయులు, డాక్టర్ అఫ్రోజ్, పంచాయతీ కార్యదర్శి త్రిపుర శంకరులు మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని స్వస్త్ నారి- సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించుట జరుగుతుందని తెలిపారు. సుమారు 200 మంది గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిజిహెచ్ నుంచి వైద్యులు డాక్టర్ సుస్మిత రావు, జనసేన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, భోగి రెడ్డి గంగాధర్, జనసేన సీనియర్ నాయకులు సక్క బ్రహ్మాజీ, నీటి సంఘం డైరెక్టర్ కడియాలు సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ గంజా రాంబాబు, టిడిపి నాయకులు, వార్డ్ నెంబర్ చోడ బత్తుల మణికంత, కరప పిఏసిఎస్ సూపర్వైజర్లు, వైద్య సిబ్బంది, అంగన్వాడీస్, ఆశ వర్కర్లు, పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర - మండపేట : మండలంలోని ఏడిద, పరిసర గ్రామాలకు రెండు రోజులపాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీ ఈపీడీసీఎల్ డిఈఈ కే రత్నాలరావు తెలిపారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏడిద విద్యుత్ సబ్‌స్టేషన్లో ఆర్డీఎస్ఎస్ పనులు జరుగుతున్నాయన్నారు. అందువల్ల గురువారం శుక్రవారం రోజుల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నామన్నారు. ఈ సమయంలో సబ్‌స్టేషన్‌లో బే ఎక్స్టెన్షన్ పనులు, పాత బ్రేకర్ స్థానంలో కొత్త బ్రేకర్ మార్చడం జరుగుతున్నందున, ఏడిద, ఏడిద సీతానగరం, ఏడిద సావరం, ఏడిద కొత్తూరు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

పీ-4 మొబైల్ అప్లికేషన్‌పై శిక్షణ

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్షిప్ మొబైల్ అప్లికేషన్ పై శిక్షణ నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సలాది శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్, మహిళా పోలీస్ వారి పాల్గొన్నారు. పేద కుటుంబాలను ఎంపిక చేయడం జరిగిందని వారికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని విధాల మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా అందుబాటులోకి తీసుకురావాలని ఆయన తెలిపారు.

ప్రపంచ టాప్ -2 జాబితాలో ఆదిత్య యూనివర్శిటీ ప్రొఫెసర్లు

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూని వర్సిటీలో ప్రపంచ టాప్- 2 శాస్త్రవేత్తల జాబితా 2025లో ఐదుగురు ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్లు ఎంపిక అయినట్లు ప్రొ. ఛాన్సలర్ డా ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. తన యూని వర్సిటీకి చెందిన ఐదుగురు అధ్యాపకులు ప్రతిష్ఠాత్మక ఎల్సెవీర్ మరియు స్టాన్‌ఫోర్డ్ యూని వర్సిటీ తయారు చేసిన 'ప్రపంచంలోని టాప్-2 శాస్త్రవేత్తల జాబితా 2025'లో చోటు దక్కించు కున్నారని ఈ గౌరవాన్ని అందుకున్న అధ్యాపకులు డా ఎలుమలై పివి, ప్రొఫెసర్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డా మహేష్ కుమార్ సింగ్, ప్రొఫెసర్, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం డా బెల్లం రామ్మోహన్‌రెడ్డి, అసిస్టెంట్ ప్రొఫెసర్ అండ్ హెడ్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం డా సుబ్రహ్మణ్య రంజిత్ పసుపులేటి, ప్రొఫెసర్ అండ్ డీన్ (ఇంటర్నేషనల్ రిలేషన్స్), మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం డా తాతబాబు అద్దేపల్లి, అసోసియేట్ ప్రొఫెసర్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఈ విజయంతో ఆదిత్య యూనివర్సిటీ మరొక మైలు రాయిని అందుకుంది. 2024లో ముగ్గురు అధ్యాపకులు ఈ జాబితాలో చోటు దక్కించు కోగా, 2025లో ఐదుగురు ఉండటం ద్వారా విశ్వవిద్యాలయం అంతర్జాతీయ స్థాయిలో తన పరిశోధన వైభవాన్ని చాటుతోందని డా ఎన్ సతీష్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డా ఎం శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎంబి శ్రీనివాస్ మరియు ఇతర విశ్వవిద్యాలయ అధికారులు ఈ గౌరవాన్ని అందుకున్న అధ్యాపకులను అభినందించారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం: తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం ధర్నా చేశారు. శానిటేషన్ సిబ్బందికి ఐదు నెలలుగా జీతాలు అందడం లేదన్నారు. 50 నెలలుగా పిఎఫ్ జమకావడం లేదన్నారు. ఈ సమస్యలపై ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్, డి సి హెచ్ ఎస్, జిల్లా కలెక్టర్ ,ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ కు వినతి పత్రాలు అందజేసినా పరిష్కారం లభించలేదన్నారు. సెక్యూరిటీ సిబ్బందికి రూ18,600 జీతం ఇవ్వాలని జీవో ఉన్నప్పటికీ కాంట్రాక్టర్ రూ11, 100 ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ ఏరియా కమిటీ అధ్యక్షులు ఓసూరి వీర్రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కే లక్ష్మీనారా యణ నేతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సెక్యూరిటీ, సిబ్బంది నాగేంద్ర రమణమ్మ, సురేష్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధికి పెట్టుబడులు : మంత్రి పయ్యావుల

విశాలాంధ్ర - నరసాపురం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల కాలంలో రాష్ట్రంలో రూ.76 వేల కోట్లు జాతీయ రహదారులకు, రూ. 90 వేల కోట్లు రైల్వే ప్రాజెక్టుల పెట్టుబడును సాధించిందని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవులు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలం పేరుపాలెంలో జరిగిన కార్యక్రమంలో బుధవారం మాట్లాడాదుతూ ఓటు తలరాతలతో పాటు అభివృద్ధికి కూడా నాంది పలుకుతుందనడానికి గత ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. వైసీపీ హయాంలో రాష్ట్రం అన్ని రంగాలలో నిర్లక్ష్యానికి గురైందన్నారు. తీర ప్రాంతంలో రహదారులు, టూరిజం అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. తొలిసారి నియోజకవర్గానికి విచ్చేసిన మంత్రికి ప్రభుత్వ విప్ నాయకర్, కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.

పవన్ హామీతో మత్స్యకారుల ఆందోళన విరమణ

విశాలాంధ్ర - యుకొత్తపల్లి: కాకినాడ జిల్లా ఉప్పాడలో రెండు రోజులుగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళనను ఎట్టకేలకు బుధవారం విరమించారు. తీర ప్రాంతంలో కాలుష్య పరిశ్రమలు నిర్మించడం వలన సముద్ర జలాలు కలుషితమై జీవనోపాధి కోల్పోతున్నామని, తమకు న్యాయం చేయాలంటూ ఉప్పాడ బీచ్ రోడ్ సెంటర్లో ఉప్పాడ, అమీనాబాద్ మత్స్యకారులు మంగళవారం ఆందోళన చేపట్టారు. అధికారులు ఎంత నచ్చజెప్పినా వినలేదు. ఉపముఖ్యమంత్రి హామీ ఇవ్వాలని పట్టుబట్టారు. బుధవారం కూడా ఆందోళన కొనసాగించారు. ఎట్టకేలకు స్థానిక ఎమ్మెల్యే, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... అక్టోబరు పదో తేదీలోపు మీతో సమావేశమౌతారని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రామస్వామి, కలెక్టర్ షన్‌మోహన్ మత్స్యకారులకు హామీ ఇవ్వడంతో ఉద్యమాన్ని విరమించారు. తొలుత ఆందోళన నిర్వహిస్తున్న మత్స్యకారులతో కలెక్టర్ ... పవన్ కల్యాణ్ ఇచ్చిన సందేశాన్ని వారికి చదివి వినిపించారు. మత్స్యకారుల సమస్యలను పరిష్కరించే విధంగా పవన్ కృషి చేస్తారన్నారని చెప్పారు. డిప్యూటీ సీఎంతో సమావేశం జరగని పక్షంలో తిరిగి 13 నుంచి ఆందోళన చేస్తామని మత్స్యకార నాయకులు ఉమ్మడి జాను, నక్క మణికంఠ, సొరాడ రాజు, ఉమ్మడి జగన్నాథం హెచ్చరించారు.

ఉప్పాడ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కమిటీ : పవన్ కల్యాణ్

విశాలాంధ్ర-కాకినాడ : కాకినాడ జిల్లా ఉప్పాడ మత్స్యకారుల ఆందోళనపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉప్పాడలో మత్స్యకారులు రెండు రోజులుగా నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో 'ఎక్స్' వేదికగా పవన్ కల్యాణ్ స్పందిస్తూ... ఫార్మాస్యూటికల్ పరిశ్రమల ప్రభావం వల్ల తమ జీవనోపాధి మీద ఏర్పడుతున్న ప్రభావాలను గురించి ఉప్పాడ ప్రాంత మత్స్యకారులు వ్యక్తపరచిన ఆందోళనలు, వారి సమస్యలు తన దృష్టిలో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం తాను శాసన సభ సమావేశాల కారణంగా వ్యక్తిగతంగా వచ్చి మత్స్యకారులతో నేరుగా చర్చించలేక పోతున్నానని అన్నారు. అయితే వారి సమస్యల పరిష్కారం కోసం సోమవారం నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చిస్తున్నానని, వారు ప్రస్తావిస్తున్న ప్రతి సమస్యను పరిగణనలోకి తీసుకొని పరిష్కార మార్గాలు అన్వేషించాలని ఆదేశించానని తెలిపారు. కాలుష్య నియంత్రణ మండలి, పరిశ్రమలు, మత్స్య, రెవెన్యూ ఉన్నతాధికారులు, కాకినాడ జిల్లా కలెక్టర్‌తో ఒక కమిటీని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందులో మత్స్యకార ప్రతినిధులు, స్థానిక నాయకులకు స్థానం ఇవ్వాలని నిర్ణయించామని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంతో పాటు జీవనోపాధుల మెరుగుదల, తీర ప్రాంత గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపైనా ఈ కమిటీ దృష్టిపెడుతుందన్నారు. నష్ట పరిహారం మదింపు గురించి చర్చిస్తుందని, మత్స్యకారుల సమస్యలను అధ్యయనం చేసి, అమలు చేయదగిన సిఫారసులతో కూడిన నివేదికను సిద్ధం చేస్తుందని, ఆ నివేదిక ఆధారంగా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఇప్పటికే వీలైనంత త్వరగా పరిష్కరించాల్సిన సమస్యలను గుర్తించడం జరిగిందని, మరణించిన 18 మంది మత్స్యకారుల కుటుంబాలకు చెల్లించాల్సిన బీమా మొత్తం చెల్లింపు, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ దగ్గర దెబ్బ తిన్న పడవలకు నష్ట పరిహారం చెల్లింపు అంశాలపై అధికారులతో చర్చించానని తెలిపారు. ఇందుకు తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించానని అన్నారు. అలాగే మచిలీపట్నం, అంతర్వేది తదితర ప్రాంతాల్లో మత్స్యకారులకు వేటకు వెళ్లేందుకు అవకాశం ఇవ్వడంపైనా ప్రత్యేక దృష్టి సారించాలని స్పష్టం చేశానన్నారు. ఈ అంశాలపై కమిటీ నివేదిక కోసం ఎదురుచూడకుండా ప్రాధాన్యంతో పరిష్కరించాలని తెలిపానన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కష్ట జీవులకు భరోసా కల్పిస్తుందని, ఈ క్రమంలోనే ఉప్పాడ మత్స్యకారుల సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లి, వారి సంక్షేమానికి ప్రాధాన్యమిస్తానని తెలిపారు. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే తాను స్వయంగా ఉప్పాడ మత్స్యకారులతో కూర్చొని అన్ని సమస్యలపై సమగ్రంగా చర్చిస్తానని హామీ ఇచ్చారు.

10 కేజీల వెండి అపహరణ

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : మండల కేంద్రమైన ప్రత్తిపాడు మెయిన్ రోడ్డులోని సురేష్ బ్యాంకర్స్, జువెలరీస్‌లో మంగళవారం అర్ధరాత్రి దాటాక చోరీ జరిగింది. ఈ విషయాన్ని బుధవారం ఉదయం పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అర్ధరాత్రి 2 గంటల సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు షాపు షట్టర్స్ ఇనుప రాడ్లతో బలంగా బద్దలు కొట్టి షట్టరును పైకి పెళ్లగించి జ్యువెలర్స్ షాప్‌లో వెండి వస్తువులు అపహరించినట్లు గుర్తించారు. ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్‌పెక్టర్ బిఎస్ అప్పారావు నేతృత్వంలో ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలానికి క్లూస్ టీం నేరం జరిగిన వివరాలను వేలిముద్రలను సేకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఆధార్ ప్రత్యేక క్యాంపులు

విశాలాంధ్ర - పెదపూడి : కొత్తగా ఆధార్ నమోదు నమోదులో ఐదు నుంచి పది సంవత్సరాలు దాటిన పిల్లలకు బయోమెట్రిక్ అప్డేట్ మొబైల్ లింక్ 2010-16 సంవత్సరాల మధ్య ఆధార్ కార్డు తీసుకుని అప్డేట్ చేయించుకొని వారు తదితర సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో ఎం శ్రీనివాసా తెలిపారు. బుధవారనం పైన పెద్దాడ కరకుదురు సహపురం, ఏపీ త్రయం గ్రామాలల్లో నిర్వహించారు. 25న పుట్టకుండా పెదపూడి వన్ పర సంపర రాజుపాలెం 26న జిమామిడి టు కాండ్రేగుల పెదపూడి టు మామిడాడ-3,4 సచివాలయాలలో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో తెలిపారు.

శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్‌గా అడపా

విశాలాంధ్ర -కోరుకొండ : కోరుకొండ మండలం శ్రీరంగపట్నం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సొసైటీ చైర్ పర్సన్‌గా ప్రమాణస్వీకారం చేసిన అడపా వీరబాబు, శ్రీమన్ కమిటీ సభ్యులు దొడ్డిమంగా, కోయిడాల వెంకటరమణకి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి .వీరితో పాటు రుడా చైర్మన్ బొద్దు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజ కవర్గం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ తనకాల నాగేశ్వరరావు, శ్రీరంగపట్నం జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ మద్దాల గంగాధర్, టిడిపి మండల అధ్యక్షులు దూది కాంతారావు జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ నిధులు పక్కదారి ?

- ప్రజాధనంతో ప్రైవేట్ పరిశ్రమకు రోడ్లు
- కూటమి పాలనలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు దుర్వినియోగం

విశాలాంధ్ర - కొవ్వూరు : కూటమి పాలనలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు దుర్వినియోగం జరుగుతుందని వైస్ ఎంపీపీ వీరమల్ల నారాయణ ఆరోపించారు. ఐ పంగిడి దేచెర్ల మధ్య ఉన్న ఒక ప్రైవేట్ పరిశ్రమకు వెళ్లే అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి కోటి రూపాయలు గ్రామీణ ఉపాధి పథకం నిధులు కేటాయించడంపై సర్వత్ర కూటమి ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సభలో ప్రతిపాదించకుండా, తీర్మానం పెట్టి ఆమోదించకుండా ఒక కార్పొరేట్ కంపెనీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, కనీసం స్థానిక కూటమి నాయకులను సంప్రదించలేదని అసంతృప్తితో ఉన్నారు. పీకే రంగారావు మాట్లాడుతూ దేచెర్ల వద్ద ఇ.జి కె రోడ్డు నుండి ఒక ప్రైవేటు కంపెనీకి వెళ్లే 800 మీటర్ల పొడవు గల ఒక రోడ్డును పేర్లు మార్చి 4 పనులుగా విభజించి అన్ని రకాల ఆమోదాలు వచ్చేలా చేయడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రోడ్లు డ్రైన్లు వేయకుండా ప్రజలకు ఉపయోగం లేని కార్పొరేట్ కంపెనీలకు ఉపయోగపడే పనులు చేయటం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద కొవ్వూరు నియోజకవర్గంలో రూ. 20 కోట్లు నిధులు మంజూరయ్యాయి వీటిలో ఐ.పంగిడి పంచాయితీకి రూ 1.15 కోట్లు నిధులు కేటాయించారు. ఐ పంగిడి పంచాయతీ పరిధిలో ఉన్న అనేక రోడ్లు డ్రైనేజీలు అధ్వాన స్థితిలో ఉన్నాయని ఊరు బాగు కోసం కాకుండా ఒక ప్రైవేట్ కంపెనీకి రోడ్డు వేయడంపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఫ్యాక్టరీ రోడ్డుకి మండల పరిషత్ నిధుల నుండి రూ. 10 లక్షలతో రహదారి నిర్మించారు. ఈ వివాదంపై వైస్ ఎంపీపీ వీరమల్ల నారాయుడు తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ ఐ పంగిడి,దేచర్ల గ్రామాలలో అనేక రోడ్లు డ్రైనేజీలు అధ్వానంగా ఉన్నాయని ఆ ప్రైవేట్ కంపెనీకి వెళ్లే రహదారికి పెట్టిన నిధులు రద్దుచేసి గ్రామ అభివృద్ధికి ఆ నిధులు ఉపయోగించాలని ఆయన కోరారు.

ఆర్ఎస్‌యు నేత నరేంద్రకు సన్మానం

విశాలాంధ్ర - అమలాపురం : ఎస్ఎస్సీ బోర్డు జాయింట్ సెక్రెటరీ సుబ్బారావుని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం ఆర్ఎస్‌యు విద్యార్థి సంఘంలో నరేంద్ర నిస్వార్థంగా చేస్తున్న సేవకు ఘనంగా సన్మానించారు. అనంతరం సర్ సివి రామన్ స్కూల్ డైరెక్టర్ రవనం వేణుగోపాల రావుని సన్మానించారు. అమలాపురంలో మీ స్కూల్ ఇంకా మంచి పేరు సాధిం చి విద్యార్థులందరికీ మంచి విద్యను అందించాలని ఇంకా మరెన్నో బ్రాంచ్‌లు పెట్టి సమాజంలో మంచి కీర్తి ప్రతిష్టలు తెచ్చుకోవాలని సలహా ఇచ్చారు.

వైసీపీ శ్రేణులకు అండగా డిజిటల్ బుక్ యాప్ లాంచింగ్

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : తాడేపల్లి వైసిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో బుధవారం వైఎస్ ఆర్సిపి విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్ర మంలో రీజినల్ కో-ఆర్డినేటర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు, పీఏసీ మెంబర్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకులు, పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణ రాజు, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు, రామచంద్ర పురం నియోజకవర్గం ఇన్చార్జి పిల్లి సూర్యప్రకాష్, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రీ పాపారాయుడు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సమకాలీన రాజకీయ అంశాలు, ప్రజా సమస్యలు తదితర అంశాలపై పార్టీ నేతలతో జగన్ చర్చించారన్నారు. అనం తరం వైసీపీ డిజిటల్ బుక్ యాప్‌ను లాంచ్ చేశారు. అన్యాయానికి గురవు తున్న వైసీపీ కార్యకర్తల కోసమే ఈ డిజిటల్ బుక్ అంటూ జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. శ్రేణులకు పార్టీ నేతలు అండగా ఉండి ఈ యాప్ ద్వారా సమస్యలను నమోదు చేయించాలని సూచించారన్నారు. అక్రమ కేసులు, అధికార పార్టీ నాయలకు వేధింపులు, స్థానిక సమస్యలను ఈ యాప్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని పార్టీ నాయకులకు సూచించారని వారు తెలిపారు.

వెంకటరత్నంకు సన్మానం

విశాలాంధ్ర - కడియం : చిన్నారులకు చెప్పులు కొనిపెట్టి, మానవతను చాటిన ట్రాఫిక్ కానిస్టేబుల్ వెలిశెట్టి వెంకటరత్నంకు బాధ్యతా సేవా సంస్థ అధ్యక్షులు గిరజాల బాబు అభినందన సత్కారం చేశారు. ఇటీవల విజయవాడ పోరంకి సమీపంలో నడిరోడ్డు మీద కాళ్లకు చెప్పుల్లేకుండా వెళు తున్న పిల్లలను చూసి చెలించి వాళ్లకి వెంటనే చెప్పులు కొనిపెట్టి తన ఉదారతను చాటుకున్నారు. ఆయన చేసిన సేవ రాష్ట్ర మంతటా వైరల్ అయింది. బాబు నేతృత్వంలో బాధ్యతా సభ్యులు బుధవారం విజయవాడ కామయ్యతోపు జంక్షన్లో ట్రాఫిక్ నిర్వహణా విధుల్లో ఉన్న ఆయన్ని కలిసి అభినందించారు. పూల మొక్కలు, మెమెంటో బహుకరించి, ఆయన సేవలు ప్రశంసించారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ ఇటు వంటి నిజమైన సేవా తత్పరులను అభినందించటం ఆనందంగా ఉందని, ఇటువంటి వారి సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. బాధ్యత సేవా సంస్థ సేవలు చేయడమే కాకుండా, ఇటువంటి వారిని గుర్తించి వారిని సముచిత రీతిలో గౌరవించడం కూడా చేస్తోందన్నారు. ఈ కార్యక్రమం లో సేవాసంస్థ సభ్యులు పాల్గొన్నారు.

నూకాలమ్మ గుడికి మైక్ సెట్ బహుకరణ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని సిరిపురం గ్రామ దేవత శ్రీ నూకాలమ్మ తల్లిని భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రామ్ కుమార్ దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన ధన సహాయంతో నూకాలమ్మ తల్లి దేవస్థానానికి మైక్ సెట్ సమర్పించి ఆయనకున్న భక్తిని చాటుకున్నారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో వేంచేసి ఉన్న అమ్మవార్ల గుడి ఉత్సవాలలో కులమా తాలక తీతంగా అందరికీ భాగస్వామ్యం కలిగి ఉంటుందన్నారు. సంవత్సరానికి ఒక సారి నిర్వహించే జాతరలో మానవ సంబంధాలు మెరుగుపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాకినాడ జిల్లా పూర్వ వైస్ ప్రెసిడెంట్ ఉమ్మిడి వెంకట్రావు, జిల్లా బీజేపీ పూర్వ కార్యదర్శి కొల్ల శ్రీనివాస్, ఏలేశ్వరం రూరల్ మండల బీజేపీ అధ్యక్షులు నీలి సురేష్, జిల్లా బీజేపీ యువ మోర్చ నాయకులు బాలేపల్లి చక్రి, జిల్లా బీజేపీ ఆర్యవైశ్య నాయ కులు వెలుగుల హరే రామ్ నూకాలమ్మ తల్లి ఆలయ కన్వీనర్ అనపర్తి భాను, టీడీపీ నాయకులు ధనేకుల వీర భద్రరావ్, వార్డు మెంబర్ చిక్కాల నాని, గ్రామ పెద్దలు తిబిరిశెట్టి సూర్యనారాయణ, కేసరియా హిందూ వాహిని మం డల అధ్యక్షులు శిష్టా సుబ్బు, అనపర్తి దుర్గా ప్రసాద్ మరియు ఆలయ కమిటీ పెద్దల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

జాషువా జయంతిని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు: మహా కవి,కవి కోకిల,కవి చక్రవర్తి,కవితవిశారద,విశ్వకవి సామ్రాట్,మధుర శ్రీనాథ,కళాప్రపూర్ణ, పద్మ భూషణ్ భూషణ్ అవార్డు గ్రహీత స్వర్గీయ గుఱ్ఱంజాషువా 130వ, జయంతి ఉత్సవాలలో భాగంగా కొవ్వూరు పట్టణంలో ఎల్ఐసి ఆఫీసు వద్ద గల విగ్రహం వద్ద సెప్టెంబర్ 28న ఉదయం 9 గంటలకు సీనియర్ రాజకీయ నాయకులు ముప్పిడి విజయరామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ ప్రజా ప్రతినిధులు,అన్ని రాజకీయ పార్టీల నాయకులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు, సాహితీ వేత్తలు, మాదిగ మేధావులు, మాదిగ ఎంపీటీసీలు,సర్పంచ్ లు పాల్గొనాలని పిలుపునిచ్చారు. వివిధ గ్రామాల నుండి మాదిగలు సకాలంలో పెద్ద ఎత్తున తరలి రాగలరని గుర్రం జాషువా కమిటీ తరపున విజయరామ్ ఆహ్వానించారు.

అన్నపూర్ణాదేవిగా అవతారం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : దసరా నవరాత్రులను పురస్కరించుకొని జీలుగు మిల్లిలోని వేంచేసియున్న శ్రీ జగదాంబ అమ్మ వారిని బుధవారం మూడవరోజు అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. సీనియర్ పాత్రికేయులు కోలా రాము దంప తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .అమ్మవారికి ప్రతిరోజు అలంకరణలు, కుంకుమ పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణం విద్యుత్ కాంతులతో అలంకరించారు.

బాలదుర్గమ్మ ఆలయంలో కుంకుమ పూజలు

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి మండలంలో దేవి నవరాత్రి మహోత్సవాలు సందర్భంగా బుధవారం అన్నపూర్ణాదేవి అవతారం లో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దేవరపల్లి బాల దుర్గమ్మ ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణ దేవి అవతారంలో అలంకరించారు ఈ సందర్భంగా పురోహితులు అఖండం వంశీకృష్ణ మూర్తి అమ్మ వారికి కుంకుమ పూజలు ముత్తైదువులచే కుంకుమ పూజలు నిర్వహించారు దేవరపల్లి ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో గల పార్వతి దేవి అన్న పూర్ణ అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఆల యం ప్రధాన అర్చకులు గోదావరి రాంబాబు శర్మ అర్చకులు కార్తీక శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు 58 మంది ముత్తైదువులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు యాదవోలు రోడ్డులో మూడు బొమ్మల సెంటర్ వద్ద గల సౌభాగ్య దుర్గాంబిక అమ్మవారి ఆలయంలో అమ్మవారికి కుంకుమ పూజలు వివిధ హోమాలు నిర్వహించారు స్థానిక పురోహితులు పెదసన గంటి సాయిబాబు శశికాంత్ శర్మ ఆధ్వర్యంలో హోమాలు పూజలు నిర్వహిం చారు పల్లపు వీధి రామాలయం వద్ద ప్రతిష్టించిన అమ్మవారు అన్నపూర్ణాదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు స్థానిక పురోహితులు కల్లూరి వెంకట సాయి శర్మ కుంకుమ పూజలు నిర్వహిం చారు దేవరపల్లి విజయ దుర్గ ఆలయంలో అమ్మ వారికి ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు మండలంలో పల్లంట్ల గ్రామంలో గల శ్రీశ్రీశ్రీ రాజరాజేశ్వరీ సమేత దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని అన్నపూర్ణ అవతారంలో అలంకరించారు పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా కుంకుమ పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు పల్లంట్లచెరువు వద్ద గల శ్రీ విజయ దుర్గ అమ్మవారు అన్నపూ ర్ణ దేవి అవ తారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు ఆలయ కమిటీ సభ్యుడు బొల్లం శ్రీనివాస్ భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేశారు. మండలంలో దుద్దుకూరు గౌరీపట్నం బంధపురం కురుకూరు త్యాజంపూడి యస్నగూడెం రామన్నపాలెం ధూమంతునిగూడెం కృష్ణం పాలెం సంగాయగూడెం చిన్నాయగూడెం యాదవోలు కొత్తగూడెం గ్రామాలలో గల అమ్మ వారు అన్నపూర్ణ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు దేవరపల్లి బాలదుర్గమ్మ ఆలయం లో ఆలయం కోశాధికారి కామిశెట్టి దుర్గారావు శిరోమణి దంపతులు పీటల మీద కూర్చుని పూజ లు నిర్వహించారు బాలదుర్గమ్మ ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ పైడికొండల సత్యనారాయణ కమిటీ సభ్యులు గారపాటి అప్పారావు పెన్నమనే వెంకట కృష్ణ జాజిమొగ్గల ప్రభాకరరావు పైడికొండల శివయ్య కామిశెట్టి మంగ మాతు సీత తదితరులు ఆలయం వద్ద భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు

మెడికల్ క్యాంపు ఏర్పాటు

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్రంలో భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో నడుస్తున్న 104 అనేక రకాలైన వైద్య సేవలను అందిస్తుందని అమరావతి రీజనల్ మేనేజర్ జి హిమజ పేర్కొన్నారు. బుధవారం పెదవేగి మండలం కొప్పుల వారి గూడెం పంచాయతీ పరిధిలోని నాగన్న గూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 104 ద్వారా పేద ప్రజలకు అనేక రకాలైన వైద్య సేవలను అందిస్తున్నామని ఆమె అన్నారు. అలాగే గ్రామాలలో వైద్య సేవలు అందుతున్న విధివిధానాలను పరిశీలించి, ల్యాబ్ టెక్నీషియన్‌ను కూడా నియమించడానికి సన్నాహాలు చేస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. బిపి, షుగర్, రక్త పరీక్షలు తదితర వైద్య సేవలను 104 ద్వారా ప్రజల వద్దకే వచ్చి పరీక్షలు నిర్వహించడం , ఉచితంగా మందులను అందించడం ఈ క్యాంపు యొక్క ప్రధాన ఉద్దేశం అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా మేనేజర్ విజయ్, జిల్లా ఇన్చార్జి కార్తీక్, వైద్య సిబ్బంది, 104 సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

శృంగవృక్షంలో స్వచ్ఛభారత్

విశాలాంధ్ర- పాలకోడేరు : ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం పురస్కరించుకొని సేవా పక్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా పాలకోడేరు మండలం శృంగవృక్షం గ్రామంలో బుధ వారం మండల బీజేపీ అధ్యక్షుడు బుద్దరాజు బలరామకృష్ణంరాజు ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలి అనే నినాదాన్ని గ్రామస్తులకు ఇవ్వడమే కాకుండా మొక్కలు నాటారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి కూటమి నాయకులు పాల్గొన్నారు.

తల్లి పాలే బిడ్డకు శ్రేయోస్కరం

విశాలాంధ్ర - పమిడిముక్కల : బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు తాగించటమే శ్రేయోస్కర మని ఎంపిడిఓ సీతారామరాజు అన్నారు. పమిడి ముక్కల పంచాయతీ కార్యాలయం లో మండల స్థాయి పౌష్టికాహారం మాసోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ బి.ఉష మాట్లాడుతూ పిల్లలకు గర్భిణీలు బాలింతలకు పౌష్టికాహారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నవీన్ కుమార్ ఏపిఎం వెంకటేశ్వర్లు , డా ఇందు ,యూనీస్ తదితరులు పాల్గొన్నారు.

శాకంబరీ దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారు

విశాలాంధ్ర - మామిడికుదురు : దశరా నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నగరం మల్లాయి పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మ వారు బుధవారం శాకంబరీ దేవిగా భక్తులకు దర్శన మిచ్చారు. వివిధ రకాల ఆకుకూరలు, కూరగా యలుతో అమ్మవారిని అలంకరించి, శ్రీ అన్నపూర్ణా దేవి అలంకరణలో అమ్మవారిని కొలుస్తూ భక్తులు పూజలు చేశారు. ఈ నెల 29న ఆలయం వద్ద విద్యార్థినీ, విద్యార్థులచే సరస్వతి పూజ అనంతరం అన్న సమారాధన ఏర్పాటు చేసినట్లు ఉత్సవకమిటి, గ్రామస్తులు తెలిపారు.

ఇసుక మేటలతో పొంచి ఉన్న ప్రమాదాలు

విశాలాంధ్ర - సీతానగరం: ప్రధాన రహదారిపై ఇసుక మేటలతో పొంచి ఉన్న పెను ప్రమాదాలు. సీతానగరం, రాజమహేంద్రవరం ప్రధాన రహదారి 12 కిలోమీటర్లు సీసీ రోడ్డు నిర్మాణం పూర్తి అయిన సంగతి అందరికీ తెలిసిందే. అయితే రఘుదేవపురం, మునికూడలి, కాటవరం, రాజంపేట గ్రామాల్లో ఉన్న ఇసుక నిల్వ కేంద్రాల నుండి గత కొద్ది రోజులుగా పెద్ద పెద్ద లారీలతో పరిమితికి మించి ఇసుక లోడ్‌తో రవాణా జరుగుతుంది కానీ ఈ రవాణాలో కొంత మంది లారీల డ్రైవర్లు ఇసుక పై భారకాలను వేయడం లేదు అని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ అధిక లోడ్ వల్ల భారకాలను వేసిన సి సి రోడ్డు పై మలుపులో ఇసుక జారుతుంది. ఈ జారిన ఇసుక మేటలుగా ఏర్పడి ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురి అవుతున్నాయి అని వాహన దారులు ఆరోపిస్తున్నారు. ఈ అధిక లోడ్లను సంబంధిత శాఖ అధికారులు అరికట్టి రోడ్డు పై ఇసుక పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే రోడ్డు పై ఉన్న ఇసుక మేటలను త్వరితగతిన తొలగించాలని , ఏదైనా పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోకుండానే అధికారులు ఈ సమస్యల పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పాత బస్టాండ్ ను సందర్శించిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

విశాలాంధ్ర -భీమవరం: భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో రూ. 55 లక్షలతో నిర్మించిన నూతన ఆర్టీసీ కాంప్లెక్స్‌ను బుధవారం కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ సందర్శించారు. ప్లాట్‌ఫామ్‌లు, రిజర్వేషన్ కౌంటర్ ను, కార్గో కౌంటర్లను పరిశీలించి ప్రయాణికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ చేకూరి రామబద్రిరాజు, పార్వతి దంపతుల ఆర్థిక సహకారంతో భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణంలో నూతన ఆర్టీసీ కాంప్లెక్స్‌ను నిర్మించడం అభినందనీయమన్నారు. ఇలాంటి చక్కటి, సౌకర్యవంతమైన కాంప్లెక్స్ నిర్మించి సమాజానికి ఉపయోగపడే మంచి కార్యక్రమాలకు తోడ్పాటు అందించిన చేకూరి రామబద్రిరాజు దంపతుల దాతృత్వం నిజంగా ప్రశంసనీయం అన్నారు. ప్రయాణికులు కూడా నూతన బస్టాండ్ లోని సౌకర్యాలపై మంత్రి శ్రీనివాస వర్మ ఎదుట సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిదిండి వినోద్ వర్మ, బిజెపి నాయకులు కాయిత సురేంద్ర , షేక్ మొహిద్దీన్, అడబాల శివ, వబిలిశెట్టి ప్రసాద్, భూపతిరాజు సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రతినిధుల శిక్షణా తరగతులు వాయిదా

విశాలాంధ్ర- పాలకోడేరు : కమిషనర్ (పిఆర్ అండ్ ఆర్డీ) వారి ఆదేశముల మేరకు ఈనెల 22 నుంచి 27వతేదీ వరకు స్వామిత్వ పేజ్ -2 నందు సర్వే జరుగుచున్న గ్రామాల నందు వేక్టోరిజషన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టి 100% పూర్తి చేయవలెనని ఆదేశాలు జారీ చేయడంతో నేటి నుండి భీమ వరం మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షులు, 14 గ్రామ పంచాయితీల సర్పంచ్ లకు మరియు గ్రామ పంచాయితీ కార్య దర్శులకు జరగవలసిన ఎల్ ఎస్ డి జి ఎస్ శిక్షణ తరగతులు వాయిదా వేసి నట్టు ఎంపీడీవో వి. రెడ్డయ్య ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి శిక్షణ తరగతుల తేదీలను ఎప్పుడు నిర్వహించేది అనే విషయాన్ని త్వరలో తెలియ జేయనున్నట్టు ఆయన తెలిపారు.

నేడు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య శాలలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర - విజయవాడ: సెప్టెంబర్ నెల ఇడియోపతిక్ ఇంట్రా క్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) అవగాహన మాసోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4.30 గంటలకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల కోడు వెంకటాద్రి చౌదరి క్యాంపస్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆ ఆసుపత్రి వైద్యులు, ప్రాంగణ హెడ్ డాక్టర్ అనుసూయ గంగూలీ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సును ఆన్లైన్ విధానంలో జూమ్ సెషన్ ద్వారా నిపుణులు తో నిర్వహిస్తున్నామన్నారు. జూమ్ సద స్సులో పాల్గొనుటకు 4068102633 ఐడీ తో పాస్ వర్డ్ : LVPEI@2025. వ్యక్తి గతంగా, ఆన్లైన్‌లో పాల్గొనవచ్చును అన్నారు. ఈ సదస్సు ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ పైన అవగాహన కలిగిస్తుందని, " నాట్ జస్ట్ ఎ హెడ్ క్ " (కేవలం తలనొప్పి కాదు) అనే అంశాన్ని ప్రచారం చేస్తుందన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ అనేది మెదడు పరిసరాలలో ఒక రకమైన ద్రవ పదార్థం అధికంగా పెరగటం వలన తలలో ఒత్తిడి పెరగటం ద్వారా సంభవించే ఒక రకమైన వ్యాధి అని, దీని వలన ప్రధానంగా తలనొప్పి రావటం మరియు దృష్టి లోపాలు సంభవించటం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి మహిళలలో అందునా బరువు, ఊబకాయం ఉన్న మహిళలో, యువతలో ఎక్కువగా కనిపిస్తుందన్నారు. ఇడి యోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ (ఐఐహెచ్) వ్యాధికి తక్షణం చికిత్స అవ సరం అని, ఈ వ్యాధి లక్షణాలు సాధారణంగా ఉండటం వలన త్వరితంగా గుర్తించలేమన్నారు. ఇడియోపతిక్ ఇంట్రాక్రానియల్ హైపర్ టెన్షన్ వ్యాధి లక్షణాలు అతి సాధారణంగా కనిపించి నప్పటికీ వాటి తీవ్రమైన మార్పులను సకాలం గుర్తించి సరియైన చికిత్స అందించటం చాల ముఖ్యమని, లేకుంటే దృష్టి లోపం తోపాటు, ఒకోసారి అంధత్వం కూడ సంభవించవచ్చునని వారు తెలిపారు. అందువలననే ఈ వ్యాధి పట్ల ప్రజలకు వ్యుత్పత్తిపరమైన అవగాహన పెంపొందించుటకు, రోగ నిర్ధారణ పట్ల ఆలస్యాలను నివారించుటకు మరియు ముందస్తు చికిత్సలను ప్రోత్సహించుట ద్వారా తీవ్ర పరిణామాలను తగ్గించుటకు ఎల్ వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల ఈ అవ గాహన సదస్సును నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9989130882 8099512020 నెంబర్లలో సంప్రదించాల్సిందిగా కోరారు.

ఉచిత హోమియో వైద్య శిబిరం

విశాలాంధ్ర - ఏలూరు : శ్యామల హోమియో హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏలూరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ(ఐ.టి.ఐ.) నందు వైరల్ జ్వరాల నివారణకు "ఉచిత హోమియో వైద్య శిబిరం"ను నిర్వహించటం జరిగింది.ప్రముఖ హోమియో వైద్య నిపుణులు డాక్టర్ అబ్బూరి అరుణ సహకారంతో వైద్య నిపుణులు డాక్టర్ బందారు సుదీప్తి నేతృత్వంలో వర్షాకాలం నేపథ్యంలో వాతావరణం మార్పులు కారణంగా వివిధ ఆరోగ్య సమస్యలు రాకుండా ఉండటానికి ముందస్తుగా 250మంది విద్యార్థులకు,సిబ్బందికి మూడు రోజులకు సరిపడా హోమియో మందులను అందించటం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ డి. భూషణం అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యం పట్ల, శుభ్రత పట్ల శ్రద్ధ వహించాలన్నారు. లయన్స్ జిల్లా నాయకులు,రిటైర్డ్ అసోసియేట్ ప్రొఫెసర్ ఎల్. వెంకటేశ్వరరావు,ఏ.ఎస్.ఐ. బందారు సుగుణారావు లు మాట్లాడుతూ విద్యార్థులు తమ అర్హతలు,నైపుణ్యాలు అభివృద్ధి చేసుకుంటూ అతి తక్కువ కాలంలో ఉపాధి అవకాశాలను అందుకోవాలన్నారు.